


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 11 బుధవారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 267
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




## 146 కోట్లకు మన జనాభా

- ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టు
- భారత్‌లో నెమ్మదించిన బర్త్ రేట్..
- తగ్గిన ఫెర్టిలిటీ రేటు..ఐక్యరాజ్యసమితి నివేదిక

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

2025 సంవత్సరంలో భారత దేశ జనాభా 146 కోట్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక రిలీజ్ చేసింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో తెలిపారు. దేశంలో పునరుత్పత్తి శాతం పడిపోయినట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. యూఎన్ఎఫ్‌పీఏ 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్టులో ఈ విషయాన్ని తెలిపారు. లక్షల సంఖ్యలో జనం ఫెర్టిలిటీ లక్ష్యాలను అందుకోవడం లేదని ఆ రిపోర్టులో చెప్పారు. ఇది నిజమైన సంక్షోభంగా మారుతోందని, దీనికి గల కారణాలు కూడా భిన్నంగా ఉన్నాయని, శృంగారం.. కాంట్రాసెప్షన్, ఫ్యామిలీ అంశాల్లో అవగాహన మారడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు ఆ రిపోర్టులో తెలిపారు. భారత్‌లో ఫెర్టిలిటీ రేటు తగ్గిందని, ఆ రేటు 1.9 శాతానికి తగ్గినట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ రేటు కనీసం 2.1గా ఉండాల్సి ఉంది. అంటే భారతీయ మహిళలు సగటున తక్కువ మంది పిల్లలకు జన్మనిస్తున్నట్లు అంచనా వేశారు. బర్త్ రేట్ స్లోగానే ఉన్నా.. దేశంలో యువత జనాభా బాగానే ఉన్నట్లు పేర్కొన్నారు. 0 నుంచి 14 ఏళ్ల వారి సంఖ్య 24 శాతంగా, 10 నుంచి 19 ఏళ్ల వారి సంఖ్య 17 శాతంగా, 19 నుంచి 24 వరకు 26 శాతంగా ఉన్నట్లు తేల్చారు. 15 నుంచి 64 ఏళ్ల వర్కింగ్ గ్రూపులో ఉన్నవారి

## కూటమి పాలనకు ఏడాది

12న అమరావతిలో భారీ బహిరంగసభ



- ఈ ఏడాది కాలంలో ఎన్నో కీలక నిర్ణయాలు
- సచివాలయానికి సమీపంలో సభ ఏర్పాట్లు
- గవర్నర్‌తో పాటు కేంద్ర మంత్రులు,మంత్రులు హాజరు
- అలాగే ఏడాది పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ విజన్ వంటి
- అంశాలపై వివిధ శాఖలు ప్రజంటేషన్లు

2

**అమరావతి-నవభూమి ప్రతినిధి**

ఏపీలో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకుంది. గత ఎన్నికల్లో వైసీపీని పూర్తి స్థాయిలో మట్టికరిపించి 164 సీట్లతో అధికారం దక్కించుకున్న కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంది. భారీ మెజార్టీతో తను గెలిపించిన ప్రజలకు దగ్గరయ్యేందుకు, వారి ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇదే క్రమంలో ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా భారీ బహిరంగసభ నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. దీన్ని రాష్ట్ర పండుగగా కూడా గుర్తించారు. రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి సమీపంలో ఎల్లుండి సాయంత్రం ఐదు గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఇందులో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కేంద్రమం త్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీల అధ్యక్షులు, కీలక నేతలు హాజరవుతారు. ఈ సభకు భారీ ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ విజన్ వంటి అంశాలపై వివిధ శాఖలు ప్రజంటేషన్లు ఇచ్చేందుకు సిద్ధం కావాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో కోరింది. దీంతో పాటు ప్రభుత్వం తమ విజన్ ను

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

- పెంచిన బస్‌పాస్ ధరలను తగ్గించాలంటూ బస్‌భవన్‌ను ముట్టడి
- రోడ్డుపై కవిత బైఠాయింపు..భారీగా ట్రాఫిక్ స్తంభన
- కవితకు పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం
- కవితను అరెస్టు చేసి,చాంద్రాయణగుట్ట పీఎస్‌కు తరలింపు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రయాణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు చంద్రయాణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించారు. దాంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం

## ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు గుడ్ న్యూస్..!

- బదిలీల కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రాష్ట్రంలో దాదాపు లక్షన్నర మంది గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు
- ప్రభుత్వానికి సమర్పించిన డిమాండ్ల జాబితాలోనూ బదిలీల డిమాండ్
- వీరి బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సర్కార్

2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కూటమి సర్కార్ మరో కీలక అడుగు వేయబోతోంది. ఇందులో భాగంగా తాజాగా సచివాలయాల

## హైకోర్టులో హరీశ్‌కు ఊరట

- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ
- ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచాడని చక్రధర్‌గౌడ్ పిటిషన్
- హరీశ్‌రావు ఎన్నికపై పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించంఇంది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## కొమ్మినేని కేసులపై కోర్టు ఆగ్రహం

- డీఎస్పీ, ఎస్పీకి మెమో జారీ
- కొమ్మినేనిపై నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు సెక్షన్ 356(2) సెక్షన్లను తొలగించాలని ఆదేశం
- "ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఈ కేసునకు ఎలా వర్తిస్తుంది?" అని పోలీసులను ప్రశ్నించిన న్యాయమూర్తి
- 14రోజుల జుడిషియల్ రిమాండ్ విధించిన కోర్టు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై నమోదైన కేసులో న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు సెక్షన్ 356(2) సెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. "ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఈ కేసునకు ఎలా వర్తిస్తుంది?" అని న్యాయమూర్తి పోలీసులను

## జాతీయ మహిళా కమిషన్ షాక్..!

- ఒకే రోజు జగన్, చంద్రబాబుకూ నోటీసులు
- ఏపీలో అధికార, విపక్షాలకు ఒకేరోజు నోటీసులు
- 2 ఘటనలపై సుమోటోగా కేసు నమోదు చేసి
- దర్యాప్తు చేయాలని ఏపీ డీజీపీకి ఆదేశాలు
- తన్మయి హత్య,వేశ్యల రాజధాని వ్యాఖ్యలపై సీరియస్

2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో అధికార, విపక్షాలకు ఒకే రోజు జాతీయ మహిళా కమిషన్ షాకులిచ్చింది. రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకున్న రెండు సంచలన ఘటనలపై సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తుకు ఏపీ డీజీపీకి ఆదేశాలు పంపింది. అంతే కాదు ఈ రెండు వ్యవహారాలపై తీసుకున్న చర్యలను తమకు తెలియజేయాలంటూ కూడా ఆదేశాల్లో పేర్కొంది. ఈ విషయాన్ని తమ ఎక్స్ హ్యాండిల్ లోనూ పోస్ట్ చేసింది. తాజాగా సాక్షి టీవీలో చర్చ సందర్భంగా అమరావతి మహిళలపై జర్నలిస్ట్ వి.వి.ఆర్.కృష్ణంరాజు చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలను సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు జాతీయ

## తన్మయి ఘటనపై సీఎం సీరియస్

- ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితిని తీసుకురావాలి
- పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశాలు
- రామగిరి మండలంలో బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై ఆరా
- నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితిని తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటుచేసుకున్న రెండు అత్యాచార ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులకు సంబంధించి విచారణ

## సజ్జలకు నోటీసులు

అరెస్ట్‌కు రంగం సిద్ధం


**అమరావతి-నవభూమిబ్యూరో**

రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి సమన్లు పంపిస్తామని ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజా స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని కమిషన్ స్పష్టం చేసింది. సజ్జల వ్యాఖ్యలను నిరసిస్తూ.. రాజధాని ప్రాంత మహిళలు ర్యాలీగా మహిళా కమిషన్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతలకు అమరావతి ప్రాంత మహిళలంటే చులకన అయిపోయిందన్నారు. గత ఐదేళ్లు కేసులో వేధించిన వైసీపీ ప్రభుత్వం .. ఇప్పుడు ఆ పార్టీ నాయకులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు.

## అరేబియా సముద్రంలో తుఫాన్

- ఏపీకి భారీ వర్షసూచన చేసిన అమరావతి ఐఎండీ
- 12వ తేదీ నుంచి ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- దక్షిణ కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు
- ఉక్కబోతకు గురవుతున్న ఏపీ ప్రజలకు ఉపశమనం

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఎండలతో అల్లాడిపోతున్న ఏపీకి అమరావతి లోని భారత వాతావరణ కేంద్రం తీపి కబురు వినిపించింది. ఈ నెల 12వ తేదీ నుంచి ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రత్యేకించి- దక్షిణ కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడొచ్చని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకిన సమయంలో రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదైన విషయం తెలిసిందే. ఉత్తరాంధ్ర నుంచి దక్షిణ కోస్తా తీర ప్రాంత జిల్లాలు, రాయలసీమ వరకూ చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు పడ్డాయి. ఎండ తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది. ఆ తరువాత మళ్లీ రుతు పవనాలు బ్రేక్ తీసుకున్నాయి. వాటి కదలికలు మందగించా యి. ఫలితంగా- ఉష్ణోగ్రత మళ్లీ మొదటికొచ్చిం ది. 40 డిగ్రీలకుపైగా ఎండ తీవ్రత కనిపిం చింది. వేడిగాలులూ వీచాయి. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరికి గురి అయ్యారు. నడివేసవి పరిస్థితులను చవి చూశారు.ఇప్పుడీ పరిస్థితి నుంచి ఉపశమనం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, ఈదురుగాలులతో

## అడవి మనిషిని సలహాదారుగా ఎంచుకున్న చంద్రబాబు..!



2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో గత ప్రభుత్వంలో సలహాదారులపై వచ్చిన విమర్శల నేపథ్యంలో సీఎం చంద్రబాబు తన ప్రభుత్వానికి సలహాదారుల్ని ఆచితూచి ఎంచుకుంటున్నారు. ఇదే క్రమంలో తాజాగా అంకారావు అనే వ్యక్తిని సలహాదారుగా ఎంపిక చేశారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా సన్మానం కోసం పిలిపించిన ఆయన్ను ఏకంగా సలహాదారుగా తీసుకుంటున్నట్లు అక్కడికక్కడే ప్రకటించి చంద్రబాబు సంచలనం రేపారు. ఇంతకీ ఎవరీ అంకారావు ? సీఎం చంద్రబాబుకు ఆయనలో నచ్చిందేంటి ? అంకారావును సలహాదారుగా నియామకం వెనుక ఉన్న కథేంటో ఓసారి చూద్దాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న అమరావతిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు పర్యావరణ మంత్రి పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఏడీసీఎల్ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి చంద్రబాబు కూడా మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికపై పలువురు పర్యావరణాన్ని

# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

2 | హైదరాబాద్ | బుధవారం | 11 , జూన్ , 2025




## భర్త హత్యకు రూ.20 లక్షలు ఆఫర్ చేసిన సోనమ్..!

**ఇండోర్-నవభూమి:** రాజా రఘువంశీ హత్య కేసులో పోలీసులు విచారిస్తున్నా కొద్దీ నిందితులు పలు కొత్త విషయాలు వెల్లడిస్తున్నారు. తన భర్తను హత్య చేస్తే రూ.4 లక్షలు ఇస్తానని సోనమ్ ముందుగా తమకు ఆఫర్ చేసిందని, హత్య అనంతరం మృతదేహాన్ని లోయలో పడేయడానికి నిరాకరించడంతో ఆఫర్‌ను ఏకంగా రూ.20 లక్షలకు పెంచిందని నిందితులు తెలిపినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రాజా రఘువంశీ హత్య కేసులో పోలీసులు విచారిస్తున్నా కొద్దీ నిందితులు పలు కొత్త విషయాలు వెల్లడిస్తున్నారు. తన భర్తను హత్య చేస్తే రూ.4 లక్షలు ఇస్తానని సోనమ్ ముందుగా తమకు ఆఫర్ చేసిందని, హత్య అనంతరం మృతదేహాన్ని లోయలో పడేయడానికి నిరాకరించడంతో ఆఫర్‌ను ఏకంగా రూ.20 లక్షలకు పెంచిందని నిందితులు తెలిపినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ఆ తర్వాత రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో పడేయడంలో సోనమ్ కూడా తమకు సహకరించిందని నిందితులు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. ఇదిలావుంటే రాజాను హత్య చేసిన నిందితులు ముగ్గురూ అతడికి ముఖ పరిచయం ఉన్నవాళ్లేనని పోలీసుల విచారణలో తేలింది. ఆ పరిచయంతోనే నిందితులు రాజాను పలకరించి, మాటల్లో పెట్టి ఒక్కసారిగా దాడిచేసి ప్రాణం తీసినట్లు వెల్లడైంది.కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది.

## నవ వార్త




## బోనాల ఉత్సవాలు.. రూ. 20 కోట్ల కేటాయింపు..

హైదరాబాద్-నవభూమిబ్యూరో

నగరంలో ప్రసిద్ధి చెందిన పండుగ బోనాల ఉత్సవాలు అని .. త్వరలో ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. పండుగ కోసం ప్రభుత్వాన్ని రూ. 30 కోట్లు అడిగామని.. రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారుజోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..2024 యాక్షన్ ప్లాన్‌ను సరిచేసుకుని 2025లో ప్లాన్ రెడీ చేసుకోవాలని అధికారులకు సూచించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లు ఈసారి జరగకుండా చూసుకోవాలన్నారు. గోల్కొండ జగదాంభిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అన్ని డిపార్టుమెంట్‌లు ఎక్కడ ఇష్యూ లేకుండా చూసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

## శాఖల కేటాయింపులు, మార్పులపై అధిష్టానంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు..

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి మధ్య చర్చలు జరుగుతున్నాయి. నిన్న (సోమవారం) కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి కానున్నారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది.

మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి,హోం, న్యాయ సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి.

అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది.

# ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నవారికి గుడ్‌న్యూస్..

హైదరాబాద్-నవభూమిబ్యూరో

ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. వృద్ధులు, మహిళలు, రైతుల సంక్షేమం కోసం కొత్త పథకాలు అమలు చేస్తున్నారు. తాజాగా ఐదేళ్ల లోపు చిన్నారుల కోసం మరో కొత్త ప్రథకాన్ని తీసుకొచ్చేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. 'బాల భరోసా' పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ పథకం ద్వారా ఐదేళ్ల లోపు చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోనుంది. సోమవారం (జూన్ 9) సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో : తెలంగాణ వెదర్ అప్డేట్స్.. నేడు ఈ జిల్లాల్లో వానలు, హెచ్చరికలు జారీ

ఈ జంటల రాశుల వారు రిలేషన్‌షిప్‌లో చాలా స్ట్రాంగ్.. ఎన్ని గొడవలొచ్చినా వీరి మధ్య బంధం మరింత బలపడుతుందట..!

బాల భరోసా పథకం కింద ఐదేళ్ల లోపు పిల్లలకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తామని ఆమె తెలిపారు. అంతేకాకుండా అవసరమైతే ఉచితంగా శస్త్రచికిత్సలు కూడా చేయించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాల వల్ల నిత్యం వందలాది మంది పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుండడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఐదేళ్ల లోపు పిల్లల కోసం ప్రభుత్వం 'బాల భరోసా' పథకాన్ని తీసుకురావడం శుభపరిణామంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ పథకం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది చిన్నారుల కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుంది.

అయితే ఈ కొత్త పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం త్వరలోనే ఈ పథకం విధివిధానాలు ఖరారు చేయనున్నారు. ఈ పథకం తెలంగాణలోని చిన్నారుల ఆరోగ్య భద్రతకు, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాకు ఒక కీలక అడుగుగా నిలవనుంది. ఇక స్కూళ్లలోనూ పౌష్టికాహారం అందించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. అంగన్‌వాడీల్లో ఇప్పటికే పౌష్టికాహారం అందిస్తుండగా.. కేజీబీవీల్లోనూ మెనూ మార్చారు. వారానికి ఐదు రోజులు గుడ్లు, నెలలో రెండుసార్లు మాసాంహారం, ప్రతి రోజు నెయ్యి ఇవ్వనున్నారు.

# కొమ్మినేని కేసులపై కోర్టు ఆగ్రహం

**(1వపేజీ తరువాయి)**సూటిగా ప్రశ్నించారు. గతంలో ఒకసారి హెచ్చరించినప్పటికీ, మళ్ళీ అవే సెక్షన్లను ఎలా నమోదు చేస్తారని నిలదీశారు. ఈ విషయంపై డీఎస్పీ, ఎస్పీకి మెమో జారీ చేశారు. ఈ సందర్భంగా, కొమ్మినేని తరపు న్యాయవాదులు కేసు నమోదైన డిబేట్‌కు సంబంధించిన వీడియోను న్యాయమూర్తికి చూపించారు. దీనితో కొమ్మినేనిపై తప్పుడు సెక్షన్లు నమోదు చేశారన్న ఆరోపణలకు బలం చేకూరింది. న్యాయమూర్తి జోక్యం ఈ కేసులో కీలక మలుపుగా మారింది.యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్ అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యల విషయంలో ప్రముఖ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనను గుంటూ రు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం శ్రీనివారావుకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినే నిని గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. రాజధాని రైతులు, మహిళల ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. ప్రముఖ టీవీ ఛానల్ లో కొమ్మినేని నిర్వహిం చిన చర్చా కార్యక్రమంలో కృష్ణంరాజు అమరావతి మహిళలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అయితే ఆ వ్యాఖ్యలను కొమ్మినేని సమర్థించినట్లు ఆరోపణలు రావడంతో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో కొమ్మినేనితో పాటు మరో జర్నలిస్టు వాడపల్లి కృష్ణంరాజు కూడా నిందితుడిగా ఉన్నారు. ఇక ఇప్పటికే ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఐటీ చట్టం కింద నాన్-బెయిలబుల్ సెక్షన్లలో కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపై కేసులు నమోదయ్యాయి. మరోవైపు సాక్షి యాజమాన్యం, వైసీపీ నేతలు కొమ్మినేని అరెస్టును వ్యతిరేకిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

# జాతీయ మహిళా కమిషన్ షాక్..!

**(1వపేజీ తరువాయి)**మహిళా కమిషన్ తెలిపింది. అమరావతిని "వేశ్యల రాజధాని"గా పేర్కొనడం మహిళా రైతులకు దారుణమైన అవమానమని తెలిపింది. ప్రజా చర్చలో ఇటువంటి ఆమోదయోగ్యం కాని, రెచ్చగొట్టే ప్రకటనలను ఎన్సిడబ్ల్యు తీవ్రంగా ఖండిస్తుందని, త్వరితగతిన దర్యాప్తు చేయాలని, సంబంధిత చట్టాల ప్రకారం రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ విజయ రహత్కర్ ఆదేశించారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకుని మూడు రోజుల్లో తమకు నివేదించాలని ఆదేశించారు. 10, 2025 అలాగే అనంతపురం విద్యార్థిని తన్మయి దారుణ హత్య నగరాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని జాతీయ మహిళా కమిషన్ మరో ట్వీట్ లో తెలిపింది. అధికారులు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనే శీర్షికతో వచ్చిన మీడియా నివేదికను జాతీయ మహిళా కమిషన్ స్వయంగా స్వీకరించిందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం నివాసి అయిన 20 ఏళ్ల సాకే తన్మయి దారుణంగా హత్య చేయబడి, ఆమె మృతదేహాన్ని తగలబెట్టారని ఆ నివేదిక పేర్కొందని తెలిపింది.నేరం యొక్క భయంకరమైన స్వభావం, బాధితురాలి కుటుంబం, సమాజానికి కలిగించిన గాయం పట్ల కమిషన్ తీవ్ర దిగ్భ్రాంతి చెందిందనట్లు వెల్లడించింది. ఇటువంటి హింసాత్మక చర్యలు మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించడం, మహిళల భద్రత , గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని తెలిపింది. కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ ఈ సంఘటనపై దర్యాప్తు స్థితి, అరెస్టులు , ప్రస్తుత అప్ డేట్స్ తో సహా వివరణాత్మక నివేదికను కోరుతూ డీజీపీకి లేఖ రాసినట్లు తెలిపింది. నిందితులపై త్వరితంగా, కఠినంగా వ్యవహరించడానికి, ఈ ప్రాంతంలో మహిళల భద్రతను కాపాడేందుకు నివారణ చర్యలను అమలు చేయడానికి ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఈ ఘటనపైనా మూడు రోజుల్లోగా నివేదికను సమర్పించాలని కమిషన్ కోరింది.

# తన్మయి ఘటనపై సీఎం సీరియస్

**(1వపేజీ తరువాయి)**వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్షపడేలా చూడాలని ఆదేశించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానని, గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు.

ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత బాలికపై రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ చిన్నారిపై అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం నాడు అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం త్వరలో అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. అలాగే బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. చిన్నారికి పూర్తి భద్రత కల్పించామని ఎస్పీ రత్న స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే రాజా సింగ్ మళ్లీ హాట్ కామెంట్స్

**హైదరాబాద్-నవభూమి:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించబోతుందంటూ కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశిస్తూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజికవర్గానికే అంటూ పార్టీలో చర్చ ప్రారంభమైంది.

మంగళవారం నాడు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని అన్నారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు బీఆర్ఎస్‌కి విక్రయించారని ఆరోపించారు. అయితే ఈసారి రానున్న ఉపఎన్నికలో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు.

ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం నాడు మరణించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ని కుటుంబసభ్యులు



గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మాగంటి మృతిచెందారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక జరగనుంది.

మరోవైపు ఇటీవల హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు.


# నన్ను చూసుకొనే.. నాకు పొగరు, దర్పం

**హైదరాబాద్-నవభూమి:** పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు పండుగలా జరుగుతున్నాయి. బాలయ్య అభిమానులు, తెలుగుదేశం పార్టీ నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బసవతారకం హాస్పిటల్‌లో బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకల్లో బాలయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం మీడియాతో బాలకృష్ణ మాట్లాడారు.

**ఈసారి బర్త్ డే ప్రత్యేకం..**

'మా నాన్న హీరో అవుతానని అనేవారు. అలాంటిది ఓ రోజు మెడిసన్ ఎగ్జామ్‌కు అప్లయ్ చేయమన్నారు.



నిజజీవితంలో డాక్టర్ కాకపోయినా.. సింహ సినిమాలో వైద్యుడిగా నటించాను. ప్రతి ఏడాది జన్మదినోత్సవం జరుపుకుంటాను. కానీ ఈసారి నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకోవటం.. పద్మభూషణ్ అవార్డ్ నాకు రావటం ప్రత్యేకం..వరుసగా నేను చేసిన నాలుగు సినిమాలు హిట్స్ అయ్యాయి. గతంలో నేను ఓ మాట అన్నాను.. ఇకనుంచి నేనేంటో చూపిస్తానని.. ఇతనికీ అంత తెలుసా.. పొగరా అనుకుంటారేమో.. నా గురించి నేను తెలుసుకోవటం కంటే పెద్ద విద్య ఏముంటుంది.. నాకు పొగరే.. నన్ను చూసుకునే నాకు పొగరు.. దర్పం.. మనిషికి పట్టుదల క్రమశిక్షణ ఉండాలి. అఖండ -2 చిత్రీకరణ కోసం జార్జియాలో మైనస్ 4 డిగ్రీల వాతావరణంలో స్లీవ్ లెస్ షర్ట్‌తో నటించా.. నటుడిగా అది నా బాధ్యత' అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

## 146 కోట్లకు జనాభా

**(1వపేజీ తరువాయి)**సంఖ్య 68 శాతంగా ఉన్నట్లు తెలిసింది. 65 ఏళ్లు దాటిన వారి సంఖ్య ఏడు శాతంగా ఉంది. అయితే భవిష్యత్తులో వయోవృద్ధుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.2025లో పుట్టిన వారి జీవన కాల అంశాన్ని నిర్ధారించారు. సగటున మగవాళ్లు 71 ఏళ్లు, ఆడవాళ్లు 74 ఏళ్లు బ్రతికే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. భారత జనాభా త్వరలో 150 కోట్లకు చేరుకుంటుందని, ఆ తర్వాత 170 కోట్ల వరకు వెళ్తుందని, అయితే మరో 40 ఏళ్లలో ఆ జనాభా తరుగుదల స్టార్ట్ అవుతుందని రిపోర్టులో పేర్కొన్నారు.

## కూటమి పాలనకు ఏడాది

**(1వపేజీ తరువాయి)**వివరించనుంది. రాష్ట్రంలో ఇప్పటికే అమలైన హామీలతో పాటు భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలపై ప్రణాళికను కూడా సీఎం చంద్రబాబు ఇక్కడ విడుదల చేయబోతున్నారు. రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సభకు రాజకీయంగా కూడా ప్రాధాన్యం ఉంది. మూడు పార్టీలతో కూడిన కూటమి రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏడాది పూర్తి చేసుకుంది. కాబట్టి మూడు పార్టీల అధినేతలు, ఇతర నేతలు ఈ సభకు హాజరై దీనిపైనా ప్రసంగాలు చేసే అవకాశం ఉంది. అలాగే కేంద్రం నుంచి కూడా ప్రతినిధులు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు గుడ్ న్యూస్..!

**(1వపేజీ తరువాయి)**ఉద్యోగుల నుంచి వచ్చిన ఓ డిమాండ్‌ను నెరవేర్చే దిశగా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందుకు సంబంధించి రెండు రోజుల్లోనే ఉత్తర్వులు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత అసలు ప్రక్రియ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో దాదాపు లక్షన్నర మంది గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు బదిలీల కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తు న్నారు. ఈ మధ్యే ప్రభుత్వానికి సమర్పించిన డిమాండ్ల జాబితాలోనూ బదిలీల డిమాండ్ ఉంది. దీంతో ప్రభుత్వం వీరి బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించి రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేయబోతున్నట్లు తెలుస్తోంది. ' సచివాలయాల్లో ఉద్యోగులు ఎంతో కాలంగా బదిలీల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఉద్యోగులకు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే బదిలీలు జరిగిపోతే పిల్లల చదువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కాబట్టి అతి త్వరలో హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం సచివాలయ ఉద్యోగులకు కల్పించనున్నట్లు తెలుస్తోంది. ఇలా బదిలీల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 వరకూ గడువు ఇస్తారని సమాచారం. అనంతరం ఈ నెల 22 నుంచి నిబంధనల ప్రకారం సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ఉంటుందని తెలుస్తోంది. సచివాలయాల యూజర్ మాన్యువల్ ప్రకారం బదిలీల్లో పలు అంశాలను ప్రాధాన్యతగా ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. ఇందులో మ్యూచువల్, స్పౌజ్, మెడికల్ గ్రౌండ్స్, దివ్యాంగులు, తల్లిదండ్రులు ఆరోగ్య పరంగా పిల్లలపై ఆధారపడి ఉన్నవారు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకంటే ఎక్కువ కాలం విధులు నిర్వహించి ఉండటం, కారుణ్య నియామకాల కింద నియామకాలు పొందిన మహిళలకు బదిలీల్లో ప్రాధాన్యత ఉండొచ్చని తెలుస్తోంది.

## అరేబియా సముద్రంలో తుఫాన్

**(1వపేజీ తరువాయి)**కూడిన భారీ వర్షాలు పడనున్నట్లు అమరావతిలోని వాతావరణ కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సగలి కరుణసాగర్ వెల్లడించారు. గంటకు 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు.

నేడు, రేపు ఈదురు గాలుల తీవ్రత దాదాపు 50 నుండి 60 కిలో మీటర్ల వరకు ఉంటుందని 12వ తేదీ నుంచి దీని తీవ్రత 40 నుండి 50 కిలో మీటర్లకు తగ్గొచ్చని అంచనావేశారు. 12వ తేదీన తిరుపతి, చిత్తూరు జిల్లాలు మినహా నెల్లూరు, ప్రకాశం వంటి ఇతర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని కరుణసాగర్ తెలిపారు.


అరేబియా సముద్రంలో తుఫాన్ తరహా వాతావరణ పరిస్థితులు నెలకొనడమే దీనికి కారణమని ఆయన విశ్లేషించారు. అరేబియా సముద్రం తూర్పు మధ్య- పశ్చిమ మధ్య ప్రాంతంలో ఈ తరహా వాతావరణం ఏర్పడిందని, ముమ్ముందు మరింత బలపడటానికి అవకాశం ఉందని కరుణసాగర్ స్పష్టం చేశారు.

## అడవి మనిషిని సలహాదారుగా ఎంచుకున్న చంద్రబాబు..!

**(1వపేజీ తరువాయి)**కాపాడేందుకు ప్రయత్నిస్తున్న వారికి సన్మానం కూడా చేశారు. ఇందులో అంకారావు ఒకరు. నల్లమల అడవుల్ని కాపాడేందుకు శ్రమిస్తున్న వారిలో అంకారావు కూడా ఒకరు. ఆయన పూర్తి పేరు కొమెర అంకారావు. పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన అంకారావుది పేద మధ్యతరగతి కుటుంబం. వ్యవసాయ కూలీగా పనిచేస్తూ దూరవిద్య ద్వారా పీజీ కూడా పూర్తి చేశారు. రోజూ ఉదయం నల్లమల అడవుల్లోకి వెళ్లడం, చెట్ల కింద పడి ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్ ఏరేయడం, కాలుష్యపు కుంటల్లోకి దిగి ప్లాస్టిక్ చెత్తను తొలగించడం, పక్షులకు గింజలు వేయడం ఆయన దినచర్యలో భాగం.

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు.బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి కవిత అరెస్టయ్యారు.



## భారత్-మయన్మార్ సరిహద్దుల్లో వరుస భూకంపాలు.. 36 గంటల్లో ఏకంగా.



భారత్-మయన్మార్ సరిహద్దుల్లో వరుస భూకంపాలుసంభవించాయి. గత 36 గంటల్లో ఏకంగా ఆరుసార్లు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 3.8 నుంచి 4.5 మధ్య నమోదైంది. చివరిసారిగా మంగళవారం ఉదయం 11:21 గంటల సమయంలో 4.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనల ధాటికి ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లోనూ భూమి కంపించింది. వరుస భూ ప్రకంపనలతో సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, ఈ ఏడాది మార్చి 28న మయన్మార్‌లో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై 7.7 తీవ్రతతో భూమి కంపించింది. ఈ శక్తిమంతమైన భూకంపం ధాటికి భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. మయన్మార్ అధికారుల ప్రకారం.. ఈ విపత్తులో దాదాపు 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ప్రకారం.. ఈ ప్రకృతి విపత్తు కారణంగా దాదాపు 200,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇక మధ్య మయన్మార్‌లోని కొన్ని ప్రాంతాలు ప్రతిరోజూ కుదుపులకు గురవుతున్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
బుధవారం
11 | జూన్ | 2025

## బెంగుళూరులో ఇప్పుడు 'విజయం' కంటే 'వేదన' వినిపిస్తోంది

కప్పుకొట్టుకొచ్చిన ఆ వీరులను కళ్లారా చూస్తూ నిలబడిన ప్రజలకు మిగిలినది కేవలం భయానక స్మృతులు మాత్రమే.అదే సమయంలో, మనం మనల్ని మనమే ప్రశ్నించుకోవాల్సిన సమయం ఇది .విజయోత్సవాలు నిర్వహించడంలో ఉన్న ఉత్సాహం, ప్రజల ప్రాణ భద్రత విషయంలో ఎందుకు కనిపించదు?భద్రత ఏర్పాట్లలో తప్పిదం జరిగినప్పుడు, బాధ్యత ఎవరిది?ఏ కారణంతోనైనా ప్రజల ప్రాణాలను పోవడం మానవీయంగా మన్నించదగినది కాదు.ఈ విషాద ఘటన కచ్చితంగా ప్రభుత్వ యంత్రాంగానికి, సామాజిక బాధ్యత కలిగిన మాకు,ముఖ్యంగా ప్రజల రక్షణ కోసం పనిచేసే అన్ని వ్యవస్థలకు ఒక గట్టిదెబ్బ కావాలి.బెంగుళూరు గొంతులో ఇప్పుడు 'విజయం' కంటే ముందుగా 'వేదన' వినిపిస్తోంది.ఆ కన్నీటిలో మునిగిపోయిన కలలకే కాకుండా, ఇకపై అలాంటి దుడిపాటు అవసరం లేకుండా చూడటం మనందరి బాధ్యత."మాధ్యమాలు మనకు ఎంతగా వడబోసి చూపినా, బెంగుళూరు తొక్కిసలాట దృశ్యాలు మనలను కుదిపేస్తున్నాయి, మనసు కలిచివేస్తున్నాయి. కాళ్ళకింద నలిగిపోతున్నవారిని కాపాడుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్న కూడా, ఆ తోపులాటల మధ్య ఏమీ చేయలేని నిస్సహాయత వారిది. పదిహేడు దండయాత్రల తరువాత, రాయల్ చాలెంజర్స్ ఆ ట్రోఫీ మీద తొలిసారిగా చెయ్యివేసిన ఆ సంతోషం బెంగుళూరు నగరానికి కానీ, ఆ రాష్ట్రానికి కానీ మిగలనివ్వకుండా చేసింది దారుణఘటన. కేరింతలు కొట్టిన ఆ గొంతులు వెంటనే కన్నీళ్ళు దిగమింగాల్సివచ్చింది. విజయోత్సవాలు విషాదంతం కావడం ఇది తొలిసారి కాదు, చివరిసారీ కాకపోవచ్చు. కానీ, రండి వేడుకచేసుకుందామని ప్రభుత్వపెద్దలే పనిగట్టుకొని పిలిచి ప్రచారం చేసిన తరువాత, కప్పుకొట్టుకొచ్చిన ఆ వీరులను కళ్ళార్పకుండా చూడవచ్చునని నమ్మివచ్చినవారి భద్రతను ఇలా గాలికివదిలేయడం సముచితం కాదు. భావితరాన్ని పోగొట్టుకున్న ఆ కుటుంబాలకు ఇది తీరనిశోకం. ఈ కార్యక్రమాన్ని ఎవరు నిర్వహించారని హైకోర్టు ప్రశ్నించింది కానీ, తెరమీద కనిపించాలన్న తాపత్రయంతో తెరవెనుకనుంచి కథ నడిపినవారెవ్వరో న్యాయమూర్తులకు తెలియకుండా ఉంటుందా? కీర్తికిరీటాలు ధరించాలని, తమదికాని విజయంలోనూ వాటా కొల్లగొట్టాలని నాయకుల తాపత్రయం. వారి అత్యుత్సానికి నిండైన జీవితాలను గడపాల్సిన యువతరం అర్థంతరంగానే నిష్క్రమించాల్సి వచ్చింది. ఒక భయానకమైన విషాదం జరిగి, ఈ పాపానికి కర్తలెవరు, కారకులెవ్వరన్న ప్రశ్నలు ఎదురైనప్పుడు మాత్రం ఈ సూత్రధారులు, పాత్రధారులు తెరమరుగైపోతారు. సన్మానాలు చేసినవారు, చేయించుకున్నవారు, విజేతలతో కలిసి ఊరేగినవారు వెనక్కుపోయి, ఓ నాలుగు కేసులు పెట్టడం ద్వారా తప్పు ఎదుటివారిమీదకు నెట్టేస్తారు. మనిషి ప్రాణంమీద కాస్తంత ప్రేమ, బాధ్యత ఉంటే ఈ ఘటన జరిగేది కాదు. ఇదేమీ ప్రళయమో, ప్రకృతివైపరీత్యమో కాదు. ఉగ్రదాడులను సైతం ముందుగా పసిగట్టనందుకు నిఘావిభాగాలను, ప్రజలకు భద్రతనివ్వనందుకు పోలీసుల తప్పుబడుతూనే ఉన్నాం.ప్రకృతి ఆగ్రహాన్ని సైతం తట్టుకునిలబడేందుకు మనిషి ప్రయత్నిస్తున్న కాలంలో, ఒక వేడుకను సక్రమంగా నిర్వహించలేకపోవడం విషాదం. వరుస తప్పిదాలు, నిర్లక్ష్యాలు ఈ ఘటనకు దారితీశాయన్నది నిజం. తవ్వితీసినకొద్దీ పాపాలచిట్టా బయటకు వస్తూనే ఉంది. ముప్పైవేలమంది పట్టేచోటుకు పదిరెట్లజనం వచ్చేట్టుగా ప్రచారాలు చేయడం, విజేతల ఓపెన్‌టాప్ ఊరేగింపుల, ట్రోఫీల ప్రదర్శనలపై విస్తృత ప్రచారాలు కలగలసి చిన్నస్వామిస్టేడియం సామర్థ్యానికి నాలుగైదురెట్లమందితో చుట్టూవున్న ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోవడానికి కారణమైనాయి. కేవలం రెండుకిలోమీటర్ల దూరం ఉన్న రెండుచోట్లలో అతికొద్దినిముషాల తేడాలో ఒకదానివెనుక మరో కార్యక్రమాన్ని, అదీ అతిభారీగా, బహిరంగంగా నిర్వహించాలన్న ఆలోచన ఎవరిదో బహుశా ఎప్పటికీ తెలియదేమో. ట్రోఫీ గెలిచిన మర్నాడే వీరుల ప్రదర్శన కూడదని, ఆనందంతో ఊగిపోతున్న అభిమానులను నియంత్రించడం కష్టమైపోతుందని చెప్పినా వినకుండా, ఆ వేడి మీదే వేడుక చేయాలంటూ పోలీసులను లొంగదీసిన నేతలెవరో ఎన్నటికీ వెలుగుచూడదేమో. కప్పుచేతిలో పట్టుకున్న విరాట్‌కోహ్లీని ప్రత్యక్షంగా చూడబోతున్నామన్న ఆనందంతోపాటు, చూసితీరాలన్న కసి క్రికెట్ ప్రేమికులకు ఉండటం సహజం. ఈ దురదృష్టకర ఘటన జరగడానికి కనీసం నాలుగైదుగంటల ముందునుంచే పరిస్థితులు చేజారిపోతున్నాయని, పట్టరాని జనసంఖ్యతో నిర్వహణ మీద పట్టుకోల్పోతున్నామని పాలకులకు తెలియకుండా ఉండదు. స్టేడియం తలుపులు మూసినంతమాత్రాన ప్రవాహం నిలిచిపోదు. వినోదం కోసం వచ్చినవారు చివరకు భీతిల్లిన మొహాలతో ప్రాణాలు ఉగ్గబట్టుకొని ఎటూకదల్లేని దుస్థితికి చేరుకున్నారు. తొక్కిసలాట గురించి తెలిసి కూడా నాయకులు నటించారు, క్రీడాకారులు నవ్వుచెరగకుండా జాగ్రత్తపడ్డారు. ఐపిఎల్ విజేతల సన్మాన కార్యక్రమాన్ని అత్యంత భారీగా, బహిరంగంగా నిర్వహించాలన్న ఆలోచన వెనుక రెండు రాష్ట్రాల, రెండు భాషల, రెండు రాజకీయపార్టీల పోటీ పనిచేసిందని కొందరంటారు. నిజానిజాలు అటుంచితే, కాస్తంత ప్రణాళికతో, మానవత్వంతో, అనవసరపు ఆర్భాటాలు, ప్రచారాలకు దూరంగా, నిబంధనలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించివుంటే అది కచ్చితంగా విజయవంతమయ్యేది, ట్రోఫీతోపాటు, ఇదీ అభిమానుల మనసుల్లో నిలిచిపోయేది.

# ఈ ఏడాది నినాదం ప్లాస్టిక్‌ను అంతం చేద్దాం



ప్లాస్టిక్‌తో కాలుష్యం అంతకంతకూ పెరిగిపోతోంది. నేల, చెరువులు, నదులు, సముద్రాలన్నింటినీ ఇది కమ్మేస్తోంది. కాలువలు, నదుల ద్వారానే ఏటా 1.1 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాల్లోకి చేరుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 కల్లా 2.9 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సముద్రంలోకి చేరే ప్రమాదముంది.

కోయంబత్తూరు దగ్గర్లోని భారతీయార్ యూనివర్సిటీకి సమీపంలో 'మరుదామలై' అటవీప్రాంతం ఉంది. ఆ అటవీప్రాంతంలో ఇటీవల ఓ ఏనుగు మృతి చెందింది. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆ ఏనుగు కడుపులో 15 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్లు గుర్తించారు! సందర్శకుల ద్వారా అటవీప్రాంతంలోకి కూడా ప్లాస్టిక్ భూతం ఇంతగా చేరిపోయిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఏనుగులే కాదు నిత్యం ఎన్నో జీవరాసులు ఈ ప్లాస్టిక్ భూతానికి బలవుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో వాటిల్లబోయే ప్రమాదాలకు ఈ ఘటనలను ముందస్తు హెచ్చరికగా భావించాలి.ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతోంది. కొన్నేళ్ల క్రితం ప్లాస్టిక్ ఉత్పత్తి ఏడాదికి 20లక్షల టన్నులు ఉండగా 2019లో ఇది 45 కోట్ల టన్నులకు పెరిగింది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే 2060 నాటికి మూడింతలు పెరిగే ప్రమాదముంది. ఈ కాలుష్య కట్టడికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించాలి. ఆ వ్యర్థాలను పునర్వినియోగించే దిశగా అడుగులు వేయాలి. ప్రస్తుతం పది శాతం కంటే తక్కువగానే ప్లాస్టిక్ పునర్వినియోగం జరుగుతోంది. దీన్ని భారీగా పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఇప్పటికే భూమ్మీద 600 కోట్ల టన్నుల మేర ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడ్డాయని లాన్సెట్ పత్రిక ఓ అధ్యయనంలో వెల్లడించింది. ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు చాలా వరకు జల వనరుల్లో చేరుతుండడం అతి పెద్ద సమస్యగా మారింది. అక్కడ అవి సూక్ష్మ రేణువులుగా విచ్ఛిన్నమవుతున్నాయి. వాటిలోని రసాయనాలు పర్యావరణానికి, సకల జీవులకూ హాని కలిగిస్తున్నాయి. ప్రధానంగా మానవ శరీరంలోని హార్మోన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడంతో పాటు క్యాన్సర్, మధుమేహం, సంతానలేమి వంటి ఇతర సమస్యలకు దారి తీస్తున్నాయంటున్నారు వైద్య నిపుణులు. ప్రపంచంలో ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో 5.2 కోట్ల టన్నులకు పైగా బహిరంగ ప్రదేశాలలో కాల్చివేస్తున్నారు. ఆ సమయంలో విడుదలయ్యే విష వాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఇవి జీవుల్లో అనేక రుగ్మతలకు కారణమవుతున్నాయి. ఓ సర్వే ప్రకారం గాలి ద్వారా మనం నిత్యం 11.3 ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులని పీలుస్తున్నాం.

ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా కొన్ని దేశాల్లోని కార్పొరేట్ సంస్థలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. 'ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకూడదు అనుకుంటే.. దాని జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం' అనే నినాదంతో అడుగులు వేస్తున్నాయి. యూకేలో ఇప్పటికే పలు సూపర్ మార్కెట్లు కూల్‌డ్రింక్ టిన్స్, గ్రీటింగ్ కార్డ్స్, బెడ్‌షీట్స్ వంటి వాటిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయడం మానేశాయి. ఉత్తర అమెరికాలోని వాల్‌మార్ట్ షాపింగ్‌మాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గించారు. స్వీడన్‌కు చెందిన ఐసీఏ రిటైల్ సంస్థ పండ్లు, కూరగాయలపై బ్రాండ్ల పేర్లను లేజర్‌తో ముద్రించే ప్రయత్నం చేస్తోంది. యూనీలివర్, జాన్సన్ వంటి సంస్థలు టూత్‌పేస్ట్, డిటర్జెంట్లను మందుబిళ్ళల రూపంలో తయారుచేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. అమెరికాలో పాల పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా సీసాలు, జగ్గుల్లో విక్రయించే విధానం ఇప్పటికే మొదలైంది. ఇది అన్ని దేశాలూ ఆచరించదగిన శుభపరిణామం.

అందుకే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టాలి. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వస్తున్న బయో ప్లాస్టిక్ వస్తువులతోపాటు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, పేపర్ గ్లాసులు తదితర ప్రత్యామ్నాయాలు వాడాలి. చాలా వరకు పట్టణ ప్రాంతాల్లో ఇంటిలో చెత్తను- తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నారు. గ్రామస్థాయిలో కూడా మార్పు రావాలి. ఇళ్లలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలి. తప్పని పరిస్థితుల్లో వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి రీసైక్లింగ్‌కు ప్రోత్సహించాలి. పిల్లలకు ప్లాస్టిక్ డబ్బాల్లో భోజనం పంపకుండా స్టీల్ బాక్సుల్లో పెట్టడం అలవర్చుకుంటే అటు పిల్లలకీ ఆరోగ్యం, ఇటు పర్యావరణ హితం కూడా. ఇలాంటి సామాజిక అంశాల పట్ల పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. యువత కూడా రీసైక్లింగ్ రంగంలోకి అడుగుపెట్టాలి. ప్రభుత్వాలు ఆ దిశగా అంకుర పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ప్రతి జూన్ 5న 150ం దేశాలను ఒకచోట చేర్చి మన ఏకైక ఇల్లు అయిన భూమిని ఉత్సాహపరిచేందుకు ఒక ప్రపంచ హరిత ఉత్సవం. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఇంత శక్తితో ఎందుకు జరుపుకుంటున్నారో ఆలోచిస్తున్నారా ? సరే, ఇది నగరాలను పర్యావరణ వేదికలుగా, ప్రజలను గ్రహ వీరులుగా మరియు ఆలోచనలను కార్యాచరణగా మార్చే రోజు. పాఠశాల పిల్లలు చెట్లు నాటడం నుండి ప్లాస్టిక్‌ను నిషేధించే నగరాల వరకు, ఈ స్మారక దినోత్సవం మనమందరం ప్రకృతి కోసం రిఫ్రెష్ బటన్‌ను నొక్కే రోజు.జూన్ 5 సందడికి మించి, సంతోషకరమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సానుకూల మార్పుకు ఒక లాంచ్ ప్యాడ్ లా పనిచేస్తుంది. భారతదేశం యొక్క సింగిల్-యూజ్-ప్లాస్టిక్ నిషేధం మరియు జెజు ద్వీపం యొక్క "ప్లాస్టిక్ జీరో" దార్శనికత వంటి శాశ్వత ప్రతిజ్ఞలు హ్యాష్‌ట్యాగ్‌లు మసకబారిన చాలా కాలం తర్వాత ఒక రోజు శక్తి విధానాలు, ఉత్పత్తులు మరియు వ్యక్తిగత అలవాట్లను ఎలా రూపొందిస్తుందో చూపిస్తుంది.ఈ ప్రయత్నాలు కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవం అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి వేదికను ఏర్పాటు చేశాయి. కానీ ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం వెనుక కథ ఏమిటి, మరియు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు? మీ పునర్వినియోగ బాటిల్‌ను పట్టుకుని, జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క మూలాలు, ఔచిత్యం మరియు విప్లవాలను మరియు మీరు కేవలం ప్రేక్షకుల కంటే ఎక్కువగా ఎలా ఉండవచ్చో అన్వేషిద్దాం.పర్యావరణ అవగాహన మరియు కార్యాచరణను ప్రోత్సహించడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవం . 1973లో "ఓన్లీ వన్ ఎర్త్" అనే నినాదంతో మొదటిసారిగా జరుపుకునే ఈ దినోత్సవం , 1972 జూన్‌లో స్టాక్‌హోమ్‌లో జరిగిన మానవ పర్యావరణంపై జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో నిర్దేశించిన దార్శనికతను గుర్తుచేస్తుంది. ఆ క్షణాన్ని గుర్తుచేసుకునేందుకు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు . నేడు, ప్రభుత్వాలు మరియు సంస్థల నుండి సంఘాలు మరియు వ్యక్తుల వరకు 150కి పైగా దేశాలలోని ప్రజలు, చెట్ల పెంపకం మరియు ప్లాస్టిక్ శుభ్రపరిచే ప్రచారాల నుండి అంతర్జాతీయ సమావేశాలు, వాతావరణ చర్య మరియు సోషల్ మీడియా ఉద్యమాల వరకు కార్యకలాపాల ద్వారా ఆరోగ్యకరమైన గ్రహం కోసం వాదించడానికి ఒక సాధారణ ప్రపంచ పర్యావరణ దినోత్సవ థీమ్ కింద ఐక్యమవుతున్నారు. ఇది వార్షిక భూమి "తనిఖీ దినం" లాంటిది, ఇక్కడ ప్రతి ఒక్కరూ ఎంత చిన్నదైనా పర్యావరణానికి సానుకూలంగా ఏదైనా చేయాలని ప్రోత్సహించబడతారు.దాని చారిత్రక మూలాల నుండి, మనం వర్తమానానికి వెళదాం. జూన్ 5, 2025 కి వేగంగా ముందుకు వెళ్దాం – ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిజంగా ప్రపంచవ్యాప్త మరియు ప్రభావవంతమైన కార్యక్రమంగా మారడానికి సిద్ధమవుతోంది. ఈ సంవత్సరం రిపబ్లిక్ ఆఫ్ కొరియా అధికారిక ఆతిథ్య దేశంగా ఉంది, 28 సంవత్సరాలలో దక్షిణ కొరియా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి. ప్రధాన వేడుకలు జూన్ 5న అంతర్జాతీయ ప్రతినిధులు, పర్యావరణవేత్తలు మరియు ఇతర ప్రముఖులు సమావేశమయ్యే "ప్లాస్టిక్ జీరో" దార్శనికతకు ప్రసిద్ధి చెందిన జెజు ద్వీపంలో జరుగుతాయి .ముఖ్యంగా, ఈ సంవత్సరం కార్యక్రమం కూడా ఒక కీలకమైన సమయంలో జరగడం గమనార్హం, ఆగస్టులో స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి ప్రపంచ నాయకులు ఒక ప్రపంచ ఒప్పందంపై చర్చలు జరపడానికి రెండు నెలల ముందు . అందువలన, 2025 వేడుకలకు అదనపు ప్రాముఖ్యతను జోడిస్తుంది.

2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ " ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం ", ఇది ప్రచారం చేయబడింది. ఈ థీమ్ ప్లాస్టిక్ వ్యర్థాలు మన ప్రపంచంలోని ప్రతి మూలలోకి – మహాసముద్రాలు మరియు తీరప్రాంతాల నుండి మనం తినే ఆహారం వరకు – ఎలా చొరబడ్డాయో హైలైట్ చేస్తుంది. ఈ ప్రచారం ప్రభుత్వాలు, పరిశ్రమలు, సంఘాలు మరియు వ్యక్తులు ప్లాస్టిక్ వాడకాన్ని తిరస్కరించాలని, తగ్గించాలని, తిరిగి ఉపయోగించాలని, రీసైకిల్ చేయాలని మరియు పునరాలోచించాలని పిలుపునిస్తుంది.ప్లాస్టిక్ వాతావరణ మరియు ఆరోగ్య ప్రమాదాలను కూడా కలిగిస్తుంది, మానవ శరీరాలలో మైక్రోప్లాస్టిక్‌లు కనిపిస్తాయి. దేశాలు ప్రపంచ ప్లాస్టిక్ ఒప్పందంపై చర్చలు జరుపుతున్నందున, ఈ ప్రచారం బయోడిగ్రేడబుల్ పదార్థాలు మరియు అధునాతన రీసైక్లింగ్ వ్యవస్థలు వంటి పరిష్కారాలను ప్రదర్శిస్తుంది, ఇవి తక్షణ మార్పును ప్రేరేపించడానికి మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు లేని భవిష్యత్తు కోసం కృషి చేస్తాయి. సంక్షిప్తంగా, మనమందరం ముందుకు వస్తే ప్లాస్టిక్ సమస్యను పరిష్కరించడం మన పరిధిలోనే ఉందని ఈ థీమ్ ధైర్యంగా గుర్తు చేస్తుంది.

# ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక




ప్రపంచ వ్యాప్తంగా తన రచనలతో,మేధో సంపత్తితో ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య ధోరణులను, మేధో ఆలోచనలను తుత్తినియలు చేసి నిలబడిన వారు అరుదు. అందులో ఎడ్వర్డ్ సయీద్, గూగి వా థియాంగో ముందు వరసలో ఉంటారు. ఒకరు పాలస్తీనాలో(1935), మరొకరు కెన్యాలో(1938) పుట్టారు. విషాదం ఏమిటి అంటే ఇద్దరూ తాను పుట్టిన నేల మీద రక్షణ లేకుంటే దశాబ్దాలుగా ప్రవాసులుగానే బ్రతికారు. 'ఓరియంటలిజం'తో ఎడ్వర్డ్ సయీద్, 'డీకాలనైజింగ్ ది మైండ్', 'మూవింగ్ ది సెంటర్' తో గూగీ తమవైన మేధో తాత్విక దారిని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావన ఆధునిక సోషల్ సైన్సెస్ పరిశోధనలలో ప్రతి గంటకూ ప్రతి కిలోమీటర్ కూ వినిపిస్తది అంటే అతిశయోక్తి కాదు.కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య ధోరణులను తమ రచనలతో, మేధా సంపత్తితో తుత్తునియలు చేసిన వారిలో ఎడ్వర్డ్ సయీద్, గూగీ వా థియాంగో ముందు వరసలో ఉంటారు. సయీద్ 1935లో పాలస్తీనాలో, గూగీ 1938లో కెన్యాలో పుట్టారు. విషాదం ఏమిటంటే, ఇద్దరూ పుట్టిన నేల మీద రక్షణ లేక, దశాబ్దాలపాటు ప్రవాసులు గానే బతికారు. 'ఓరియంటలిజం' రచనతో ఎడ్వర్డ్ సయీద్‌బీ 'డీకాలనైజింగ్ ద మైండ్', 'మూవింగ్ ద సెంటర్' రచనలతో గూగీ తమవైన మేధా తాత్త్విక మార్గాల్ని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావనా లేకుండా ఆధునిక సామాజిక శాస్త్రాలు అసంపూర్ణం.

మూల వాసుల మౌఖిక గాథలను పారవశ్యంతో ప్రపంచ యవనిక మీద నిలబెట్టిన సాహసి గూగీ. తండ్రి థియాంగో 'గికుయు' తెగకు చెందిన ఒక విస్తాపితుడు, ఇద్దరు అన్నలు 1950ల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మౌ మౌ సాయుధ పోరాటంలో అమరులు. గూగీ బాల్యం ఈ సాయుధ పోరాటం నేపథ్యంగా గడిస్తే, యవ్వనం స్వీయపాలన వచ్చాక కొనసాగిన నియంతల పాలన నేపథ్యంగా గడిచింది. ఆంగ్ల సాహిత్యం చదువుకుని నైరోబి విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టాడు. అధ్యాపకుడిగా ఉన్న కాలంలోనే ఆయనపై రాజ్యం కన్నెర్ర చేసింది. దీనికి కారణం వలస పాలన అనంతరం కెన్యా పాలకుల దాష్టీకాలపై ఆయన చేసిన రచనలు. మొదట 'జేమ్స్ గూగీ' పేరుతో ఇంగ్లీషులో రచనలు చేసిన గూగీ తదనంతరం కాలంలో వలసవాద చిహ్నమైన 'జేమ్స్'ను తన పేరు నుండి తొలగించుకున్నాడు. ఇంగ్లీషును వదిలి మాతృభాషలైన 'గికుయు', 'స్వాహిలి' భాషలలో రాయటం మొదలుపెట్టాడు. ఈ నిర్ణయం తోనే ఆయన సాహిత్య రాజకీయ కార్యాచరణ మొదలైంది. ఆ క్రమంలో స్థానిక భాషలకు మౌఖిక సాహిత్యం ఎంత ముఖ్యమో బలంగా వాదించాడు. ఒక దశలో ఇంగ్లీష్ డిపార్టుమెంటులను రద్దు చేయాలి అనేదాకా పోయాడు.పంతొమ్మిది వందల యాభైలలో సాయుధ రాజకీయాల తర్వాత, కెన్యా వలస పాలన నుంచి విముక్తం అయ్యాక, డెబ్బయ్యవ దశకంలో తన సహచర నాయకులు పాలకులుగా మారడం మూలంగా, గూగీ బలవంతపు ప్రవాసిగా మారాల్సి వచ్చింది. మాతృదేశాన్ని వదిలిన తర్వాత దశాబ్దాలపాటు ప్రవాసి గానే బతికాడు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో తులనాత్మక సాహిత్యం అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశాడు.పూర్వీకులు వారసత్వంగా కాపాడుకున్న అపారమైన జానపథ కథలు, ఇతిహాసాలతోపాటు, కెన్యా సాయుధ పోరాటం భూమికగా పనిచేసిన గెరిల్లా వీరుల సాహస గాథలే గూగీ రచనల సారం. కెన్యా దేశంపై వలస పాలన తెచ్చిమోపిన ఆంగ్ల విద్య ఎలా స్థానిక భాషలను, సంస్కృతులను ధ్వంసం చేసిందో ఆయన ప్రతి రచన లోనూ చూడగలం. వలసవాద అణచివేతను ఆయనతోపాటు ఆయన సృష్టించిన పాత్రలూ ఎదుర్కోవటం ఒక విశేషం. 'మాటిగిరి' అనే నవలలో మాటిగిరి పాత్ర మీద పోలీసులు లుక్ అవుట్ నోటీసు కూడా ఇచ్చారు! ఆయన రచనల్లోని పాత్రలు కూడా పాలకులను వణికించాయంటే వాటి బలాన్ని, ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు.'వీప్ నాట్, చైల్డ్', 'ద రివర్ బిట్వీన్', 'అ గ్రైన్ ఆఫ్ వీట్', 'పెటల్స్ ఆఫ్ ద బ్లడ్', 'డెవిల్ ఆన్ ద క్రాస్', 'మాటిగిరి', 'విజార్డ్ ఆఫ్ క్రౌ' వంటి నవలలతో బాటు కథలు, నాటకాలు, 'డికాలనైజింగ్ ద మైండ్', 'పెన్ పాయింట్స్ అండ్ గన్ పాయింట్స్', 'బారెల్ ఆఫ్ పెన్', 'మూవింగ్ ద సెంటర్' వంటి నాన్ ఫిక్షన్, జైలు డైరీ, యుద్ధకాలం నాటి జ్ఞాపకాలు... మొదలైనవి గూగీ ప్రసిద్ధ రచనలు. "చరిత్రలో భాష సంస్కృతులనేవి ప్రజల సామూహిక జ్ఞాపకాల నిధి" అంటాడు గూగీ. పూర్వీకులు వారసత్వ సంపదగా కాపాడుకుంటూ వచ్చిన ఆ నిధిని పాశ్చాత్య వలసవాదం, భాషా సామ్రాజ్యవాదం కబళిస్తున్నాయి అంటూ, ఆంగ్ల భాషా సాహిత్యాల స్థానే అంతరించిపోతున్న స్థానిక మూలవాసుల భాషలను అధ్యయనం చేయాలి అని బలంగా వాదించాడు.వలస వాదం తెచ్చిన క్రైస్తవ మతం, పాశ్చాత్య విద్య స్థానిక తెగల మధ్య ఎలాంటి అంతర్గత విభేదాలను, సాంస్కృతిక వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నాయో, ఆ రెండు సమాజాల మధ్య పారుతున్న నది సజీవమైన జీవన విధానాన్ని ఎలా కాపాడుకుంటూ వస్తున్నదో 'ద రివర్ బిట్వీన్' నవలలో చూడగలం. ఇది కెన్యా దేశ కథ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జాతులు, వారి బాషా సంస్కృతుల వలపోత. ఈ ప్రపంచంలో నల్లవాడిని తెల్లవాడు, స్త్రీని పురుషుడు, కూలీని రైతు క్రమానుగతంగా దోపిడీ చేస్తున్నారుబీ వీరందరిలోనూ నల్ల జాతి స్త్రీ, వ్యవసాయ కూలీ అత్యంత వ్యవస్థీకృత హింసకు బలవుతున్నారు అంటాడు 'విజార్డ్ ఆఫ్ క్రౌ' నవలలో.ఇరవై తొమ్మిదేళ్ళ కిందట హైదరాబాద్‌లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ జాతుల సమస్య మీద నిర్వహించిన సదస్సులో పాల్గొనటానికి గూగీ ఈ దేశం వచ్చాడు. హుస్నాబాద్‌లో అమరుల స్మృతిలో నిర్మించుకున్న ఆసియాలోనే అతిపెద్దదైన స్థూపాన్ని పారవశ్యంతో చూసాడు. "మీకు కనీసం అమరుల జ్ఞాపకాలను నిలబెట్టుకునే స్వేచ్ఛ అయినా ఉంది," అని సంతోష పడ్డాడు. ఆనాటికే తాను కెన్యా విడిచి అమెరికాలో ప్రవాసిగా బ్రతుకుతున్న వైనాన్నీ, పుట్టిన నేల మీద 'మౌ మౌ' సాయుధ పోరాట కాలంలో ప్రాణాలను కోల్పోయిన సహచరులనూ యాది చేసుకున్నాడు. మళ్ళీ ఏడేళ్ళ క్రితం 2018లో హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు తన బాల్య యాది చద్దిమూటను వెంట పెట్టుకుని వచ్చాడు. గూగీ కథ వింటుంటే బస్తర్ అడవుల్లోని ఆదివాసీ గూడేల్లో, తెలంగాణ మారుమూల పల్లెల్లో నీకూ నాకూ ఎదురైన ఆకలి, అవమానం, పీడన అంతా అద్దం ముందు నిలబడినట్టు ఉంటుంది.



## శక్తి కేంద్రాల జాగృతే ఆనందమార్గం



మన అంతర్గత సూక్ష్మ వ్యవస్థ లేదా యంత్రాంగం మనలో ఏడు పొరలుగా పని చేస్తుంది. ఈ ఏడు పొరలే మనలోని శక్తి కేంద్రాలు. వాటినే చక్రాలు అంటాం. అదే మన శరీరంలో మనకు కనిపించని కేంద్రీయ నాడీ వ్యవస్థ. ఆత్మ సాక్షాత్కారం పొంది వాటిని జాగృతం చేసుకోవడమే మానవులు ఆనందాన్ని పొందే మార్గం.ఈ శక్తి కేంద్రాల గురించి మరింత వివరంగా తెలుసుకుందాం.మూలాధార చక్రం: మొదటి శక్తి కేంద్రమైన మూలాధార చక్రం మన విసర్జనావయవాల మీద ప్రభావం చూపుతుంది. అది మనకు ఒక రకమైన ఆనందాన్ని ఇస్తుంది. మిగిలిన లోతైన, సున్నితమైన విషయాల వల్ల కలిగే అనుభూతులు ఈ ఆనందాన్ని అధిగమించకూడదంటే... మనలో అమాయకత్వం ఉండాలి. అది గణేశుడి సహజమైన లక్షణం. అదే మనలో ఉండాల్సిన మొదటి లక్షణం. ఈ అమాయకత్వం కావాలనుకుంటే వచ్చేది కాదు. అది అంతర్గతంగా నిర్మితమై ఉండాలి. కానీ సహజయోగ సాధనతో మూలాధార చక్రాన్ని శుద్ధి చేసుకోవడం ద్వారా దాన్ని పెంచుకోవచ్చు.స్వాధిష్టాన చక్రం: రెండో శక్తి కేంద్రమైన స్వాధిష్టాన చక్రం... సృజనాత్మకత వల్ల కలిగే ఆనందానికి ప్రతీక. కొందరు దేన్నయినా సృష్టించాలని ఆరాటపడతారు. పుస్తకం రాయడం, చిత్రాన్ని గీయడం లాంటివి ఎంతో ముఖ్యంగా భావిస్తారు. ఈ సృజనాత్మకతకు హేతుబద్ధమైన మెదడు తోడైతే... తమ గొప్పతనం వల్లే మంచి సత్ఫలితాలు, విజయం చేకూరుతున్నట్టు భావిస్తారు. కానీ ఈ ఆలోచన సరికాదు. దీన్ని అధిగమించాలంటే నిర్విచార స్థితిలోకి వెళ్ళాలి. మీ అవగాహన ప్రకాశవంతమైనప్పుడు ఇది జరుగుతుంది. అప్పుడు మీరు దేన్ని సృష్టించినా... దాన్ని కేవలం గమనిస్తూ ఉంటారు. ఆ నిర్విచారమైన స్థితిలో దేన్ని సృష్టించినా దాన్ని ఆనందించగలుగుతారు. మనలోనే ఉన్న శ్రీబ్రహ్మదేవ సరస్వతీతత్త్వాన్ని జాగృతపరచడం వల్లే ఇది సాధ్యమవుతుంది.నాభి లేదా మణిపుర చక్రం: ఆకలితో ఉన్నప్పుడు ధ్యానంలో కూడా సరిగ్గా కూర్చోలేం. ఆహారాన్ని తిన్నప్పుడు మనకు ఎంతో ఆ న ం ద ం కలుగుతుంది. అయితే ఈ ఆనందం తాత్కాలికం. ఎందుకంటే దేన్నైనా సంపూర్ణంగా ఆనందించగలిగితే... దాన్ని మళ్ళీ మళ్ళీ కోరుకోం. ఈ స్థితికి చేరుకోవడానికి సంతృప్తి ఒక్కటే సాధనం. రెండు ముద్దలు తిన్నా సంతృప్తి చెందగలగాలి. నాభీ చక్రాన్ని సరిచేసుకొనే మార్గం ఈ సంతృప్తే. నిత్య ధ్యాన సాధన ద్వారా మనలోని శ్రీలక్ష్మీనారాయణ శక్తిని జాగృతం చేసుకోవడం ద్వారా ఇది సాధ్యపడుతుంది. సంతృప్తి అనేది ఆత్మసాక్షాత్కారం లేకుండా లభించదు. ఆత్మసాక్షాత్కారం పొందితే... మీ ఆత్మను ఏది సంతృప్తి పరుస్తుందనేది తెలుస్తుంది. అప్పుడు మీ ప్రాధాన్యాలు మారుతాయి.

## రబ్బర్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం.. ఎగసిపడుతున్న మంటలు



**ఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో వరుస అగ్నిప్రమా దాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవాళ ఉదయం ద్వారకా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఢిల్లీలోని మరో ప్రాంతంలోనూ ప్రమాదం చోటు చేసుకుంది. మంగోల్‌పురి ఇండస్ట్రియల్ ప్రాంతం లోని రబ్బర్ ఫ్యాక్టరీలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని 12 ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఇవాళ ఉదయం 9:58 గంటల ప్రాంతంలో ద్వారకా సెక్టార్-13 లోని శపథ సొసైటీలో అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. అపార్ట్‌మెంట్‌లోని ఎనిమిది, తొమ్మిది అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన నివాసితులు ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో భవనంపై నుంచి కిందకు దూకేశారు. అలా ప్రాణాలను కాపాడుకునే క్రమంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ముందుగా పదేళ్ల ఇద్దరు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడేందుకు బాల్కనీ నుంచి కిందకు దూకేశారు. పిల్లల తండ్రి 35 ఏళ్ల యష్ యాదవ్ కూడా కిందకు దూకాడు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అధికారులు వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు.

## భర్త హత్య అనంతరం 18 రోజులు సోనమ్ ఎక్కడికెళ్లింది.. యూపీకి ఎలా చేరింది..?



భార్యతో కలిసి హనీమూన్ కు వెళ్లి మేఘాలయ లో హత్యకు గురైన రాజా రఘువంశీ మర్డర్ కేసులో ట్విస్టుల మీద ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. నిందితులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారణ మొదలుపెట్టారు. ఈ విచారణలో నిందితులు హత్యకు సంబంధించి పలు విషయాలు వెల్లడించినట్లు దర్యాప్తు బృందంలోని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

విశ్వసనీయ వర్గాలు వెల్లడించిన ప్రకారం.. మే 23న రాజా రఘువంశీని హత్య చేసిన అనంతరం సోనమ్ రఘువంశీ కూడా ముగ్గురు కిరాయి హంతకులతో కలిసి 11 కిలోమీటర్లు నడిచివెళ్లింది. ఆ తర్వాత సోనమ్ గువాహటికి వెళ్లి అక్కడి నుంచి రైలులో మే 25న ఇండోర్‌కు చేరుకుంది. అక్కడ సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహ ఓ హెూటల్ గదిలో ఆమెను ఉంచాడు. అతడు కూడా పక్కనే మరో హెూటల్‌లో ఉన్నాడు.అదేవిధంగా ముగ్గురు కిరాయి హంతకులకు కూడా రాజ్ కుశ్వాహ ఓ ఇంట్లో మకాం ఏర్పాటు చేశాడు. ఈ క్రమంలో జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని ఓ లోయలో రాజా రఘువంశీ మృతదేహం లభ్యం కావడం, అతడి తలపై పదునైన కత్తితో నరికిన గాయాలు ఉండటంతో మిస్సింగ్ కేసు కాస్త హత్య కేసుగా మారింది. సోనమ్ ఫోన్ కాల్ డేటాను పోలీసులు పరిశీలించగా రాజ్ కుశ్వాహతో తరచూ ఫోన్‌లో మాట్లాడినట్లు తేలింది.ఈ లోగా రాజ్ కుశ్వాహ.. సోనమ్‌ను ట్యాక్సీ మాట్లాడి ఉత్తరప్రదేశ్‌కు పంపించాడు. ఆ తర్వాత పోలీసులు రాజ్ కుశ్వాహను అదుపులోకి తీసుకుని విచారించగా కిరాయి హంతకుల విషయం, హత్యకు ప్లాన్ చేసిన విషయం వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున సోనమ్ యూపీలోని ఘాజీపూర్‌లో ప్రత్యక్షమైంది. తాను మాదకద్రవ్యాలు ఇచ్చారని, తాను ఏ హత్య చేయలేదని డ్రామాకు తెరలేపింది.కానీ పోలీసులకు అప్పటికే రాజ్ కుశ్వాహ ద్వారా విషయం తెలిసి ఉండటంతో ఆమెది డ్రామా అని వెంటనే గుర్తించారు. అనంతరం మేఘాలయ పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి మూడు రోజుల ట్రాన్సిట్ రిమాండ్ మీద షిల్లాంగ్‌కు తరలించారు. అదేవిధంగా కిరాయి హంతకుల లోకేషన్‌ను ట్రేస్ చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వాళ్లను కూడా ఏడు రోజుల ట్రాన్సిట్ రిమాండ్ మీద షిల్లాంగ్‌కు తీసుకెళ్లారు. అక్కడ పోలీసుల విచారణలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన మేఘాలయ పోలీసులకు మృతదేహం పడి ఉన్న దగ్గర కత్తి దొరికింది. అక్కడికి సమీపంలోనే హంతకుడు ఆకాశ్ షర్ట్ లభ్యమైంది. ఆ షర్ట్ అంతా రక్తపు మరకలతో ఉంది. ఘటనా ప్రాంతానికి ఆరు కిలోమీటర్ల దూరంలో సోనమ్ రెయిన్ కోట్ లభ్యమైంది. రక్తం మరకలైన షర్ట్‌ను విప్పేసిన ఆకాశ్‌కు సోనమ్ తన రెయిన్ కోట్ ఇవ్వగా.. ఆరు కిలోమీటర్ల నడక తర్వాత అతడు ఆ రెయిన్‌కోట్‌ను కూడా తీసిపారేశాడు. ఆ తర్వాత అంతా ఇండోర్‌కు చేరుకుని వేర్వేరు చోట్ల మకాం వేశారు.కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

## రాజస్థాన్‌లో విషాదం.. నదిలో మునిగి ఎనిమిది మంది మృతి

**టోంక్-నవభూమి:** రాజస్థాన్‌లో విషాదం చోటు చేసుకుంది. టోంక్‌జిల్లాలోని బనసా నది లో ఈతకు వెళ్లి ఎనిమిది మంది యువత ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురిని స్థానికులు రక్షించారు.టోంక్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికాస్ సంగ్వాన్ తెలిపిన వివరాల ప్రకారం.. 25 నుంచి 30 ఏండ్ల మధ్య వయసున్న 11 మంది యువత మంగళవారం ఈత కొట్టేందుకు బనసా నదికి వెళ్లారు. అక్కడ నదిలోకి దిగి స్విమ్ చేస్తూ గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన టోంక్ పోలీసులు.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సాయంతో నదిలో మునిగిపోయిన వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. ముగ్గురిని ప్రాణాలతో రక్షించగా.. ఎనిమిది మంది నీటిలో మునిగి మృతి చెందారు. మృతదేహాలను నదిలోనుంచి వెలికి తీసిన పోలీసులు అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముడా కేసులో రూ.100కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ..!

**మైసూరు-నవభూమి:** అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్థలాల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.100 కోట్ల మార్కెట్ విలువైన 92 ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ.400కోట్ల విలువైన ఆస్తులు ఈ కేసులో జప్తు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తులు సహకార సంఘాల పేరుతో నమోదయ్యాయని.. ముడా అధికారులతో సహా పలువురు బడా వ్యక్తులకు బినామీలుగా ఉన్న వ్యక్తులపై ఈ ఆస్తులు ఉన్నాయని ఏజెన్సీ ఆరోపించింది. ఇప్పటివరకు తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ మార్కెట్ ప్రకారంగా రూ.400కోట్లుగా ఉంటుందని పేర్కొంది. ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులపై 1860 నాటి భారత శిక్షాస్మృతి, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మైసూర్‌లోని లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ముడా స్థలాల కేటాయింపులో భారీ కుంభకోణం జరిగినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జీటీ దినేష్ కుమార్ సహా మాజీ ముడా కమిషనర్ల పాత్ర అనర్హమైన సంస్థలు, వ్యక్తులకు పరిహారంగా స్థలాలు కేటాయించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఈడీ వర్గాలు తెలిపాయి. అక్రమ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సైతం కేంద్ర దర్యాప్తు సంస్థ సేకరించినట్లుగా సమాచారం.కేసు విషయానికి మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందిన 3.2 ఎకరాల భూమి విషయంలో కుంభకోణానికి సంబంధించింది. అయితే, వాస్తవానికి సతీమణి పార్వతికి 2010లో ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి కేసరే గ్రామంలోని 3.2 ఎకరాల భూమిని గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ భూమిని ముడా సేకరించింది. ఆ భూమికి పరిహారం ఇవ్వాలని పార్వతి డిమాండ్ చేయడంతో ముడా ఆమెకు దక్షిణ మైసూర్‌లోని విజయానగర్‌లో 14 ప్లాట్లను కేటాయించింది.

# ప్రియుడి కోసం ఎంతకు తెగించింది



**హసన్-నవభూమి:** ఈ మధ్య కాలంలో కొందరు మహిళలు మరీ దారుణంగా ప్రవర్తిస్తున్నారు. పెళ్లై పిల్లలు ఉన్నాక కూడా పరాయి పురుషులతో ప్రేమలో పడుతున్నారు. చాటుమాటుగానే వ్యవహారం సాగిస్తూ.. వారిని పెళ్లి చేసుకోవడానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ముఖ్యంగా భర్త, పిల్లలను అడ్డు తొలగించుకుని మరీ అతడితో వెళ్లిపోవాలని చూస్తున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఇలాంటి కేసులు ఎన్నో వెలుగులోకి రాగా.. తాజాగా కర్ణాటకకు చెందిన ఓ మహిళ అచ్చంగా ఇలాగే ప్రవర్తించింది.ప్రియుడి కోసం ఏకంగా తన కుటుంబంలోని ఐదుగురు సభ్యులను అంతమొందించాలనుకుంది. అందులో భర్త, ఇద్దరు పిల్లలు సహా అత్తమామలు ఉన్నారు. అయితే రెండు నెలలుగా వీరు తినే ఆహారంలో నిద్ర మాత్రలు కలుపుతున్న ఈమె కథ బయటకు రాగా.. అదృష్టవశాత్తు కుటుంబ సభ్యులు అంతా బతికిపోయారు. మరి ఈ నిజం ఎలా నిగ్గు తేలిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి.కర్ణాటకలోని హసన్ జిల్లాకు చెందిన 33 ఏళ్ల చైత్రకు గజేంద్రతో 11 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే వీరి అన్యోన్య దాంపత్యానికి ప్రతీకలుగా ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. ప్రస్తుతం వరుసగా వారి వయసు 10, 8 ఏళ్లు కాగా.. ఇంట్లోనే ఉంటూ వారిని చూసుకుంటోంది. భర్త ఉద్యోగం చేస్తున్నాడు. అత్తమామలు కూడా వీరి దగ్గరే ఉంటున్నారు. అయితే ఇంతకాలం బాగానే ఉన్న చైత్రకు మూడేళ్ల క్రితం నుంచి పరాయి పురుషులపై మనసు పారేసుకుంటోంది. తొలిసారి పునీత్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం సాగించింది. ఎవరికీ తెలియకుండానే చాటుమాటుగా వ్యవహారం సాగించినా.. ఓరోజు భర్త చూశాడు. దీంతో అతడు చైత్ర తల్లిదండ్రులకు విషయం చెప్పాడు.ఇలా ఇరుకుటుంబాలు జోక్యం చేసుకోవడంతో.. చైత్రకు బుద్ధి చెప్పారు. ఇక నుంచి భర్తతో చక్కగా ఉంటానని చెప్పగా ఓకే అనుకున్నారు. గజేంద్ర కూడా భార్యను తెచ్చుకుని ఇంట్లోనే పెట్టుకున్నాడు. కొన్ని నెలలు బాగానే ఉన్నప్పటికీ.. చైత్ర నివసించే ప్రాంతంలోనే ఉండే శివ్ అనే వ్యక్తితో ఆమెకు స్నేహం ఏర్పడింది. అదికాస్తా త్వరగానే వివాహేతర సంబంధంగా మారింది. ఇది కూడా భర్తకు తెలియగా.. చైత్రతో గొడవ పడ్డాడు. దీంతో ఆమెనే అతడిపై కేసు పెట్టగా.. గజేంద్ర కొన్నాళ్లు జైల్లోనే ఉన్నాడు. కానీ కొన్ని నెలల క్రితమే విడుదల అయి ఇంటికి వచ్చాడు. ఇక అప్పటి నుంచి చైత్ర భర్త, పిల్లలు, అత్తమామలపై అతిప్రేమ చూపిస్తోంది.ప్రతిరోజూ వీరికి అన్ని రకాల వంటకాలను ఆమెనే దగ్గరుండి వండి వార్చి పెడుతోంది. అయితే చైత్ర తీరు అనుమానంగా తోచగా.. గజేంద్ర ఆమెపై ఓ కన్నేశాడు. ఆమె ఫోన్ చూస్తే.. ఆమె ప్లాన్ తెలుస్తుందని ఫోన్ కోసం వెతికాడు.


ఈ సమయంలోనే ఆమె బ్యాగులో 40 నుంచి 50 వరకు మాత్రలు దొరికాయి. దీంతో వాటిలోంటి ఓ షీట్‌ను దోచేసిన అతడు నేరుగా ఆస్పత్రికి వెళ్లాడు. ఈ మాత్రలను దేనికోసం వాడతారని అడగ్గా.. వైద్యుడు షాకింగ్ సమాధానం చెప్పారు.

అవి నిద్ర మాత్రలు అని.. వైద్యుడు చెప్పకుండా వాటిని వాడకూడదని వివరించారు. అలాగే వీటిని రోజూ తీసుకుంటే స్లో పాయిజన్‌గా మారి త్వరలోనే ప్రాణాలు కోల్పోతారని వెల్లడించారు.ఇదంతా విన్న గజేంద్ర నేరుగా ఇంటికి వెళ్లి తన కుటుంబ సభ్యులను ఆస్పత్రికి తీసుకు వచ్చాడు. ముఖ్యంగా పిల్లలు, తల్లిదండ్రులను తీసుకు వచ్చి తనతో సహా అందరికీ పరీక్షలు చేయించుకున్నాడు.

ఈక్రమంలోనే వారంతా గత రెండు నెలలుగా స్లో పాయిజన్ తీసుకుంటున్నట్లు గుర్తించిన వైద్యులు చికిత్స అందించారు. అదృష్టవశాత్తు వీరు ప్రాణాలతో బయట పడ్డారు.

అయితే తామందరినీ భార్య చంపాలని చూడగా.. వెంటనే గజేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చైత్రను, ఆమె ప్రియుడు శివ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఆ మాత్రలు ఎవరిచ్చారు, కుటుంబ సభ్యులను చంపాలనే ఐడియా ఇచ్చింది ఎవరని తెలుసుకునే పనిలో పడ్డారు. మరోవైపు పిల్లలు కూడా తమ తల్లి ఆ మాత్రలను టీ, కాఫీలతో పాటు ఇతర ఆహార పదార్థాల్లో కలపడం చూశామని చెప్పారు. గజేంద్ర సహా అతడి తల్లిదండ్రులు ఇద్దరూ.. భోజనం చేసిన తర్వాత వికారం, తలతిప్పడం వంటివి అయ్యేయని పేర్కొన్నారు. కానీ ఏరోజు తమ కోడలిని అనుమానించలేదని.. తమ కొడుకు మాత్రలను చూడడం వల్లే ఆమె చేసిన కుట్ర బయటపడిందని చెప్పుకొచ్చారు.

# బెంగళూరులో దారుణ ఘటన




**బెంగళూరు-నవభూమి:** కర్ణాటకలోని బెంగళూరులో వివాహేతర సంబంధం ఒక ప్రాణం బలితీసుకుంది. యశాస్ అనే వ్యక్తి ఓ వివాహితను హెూటల్‌లో 17 సార్లు పొడిచి అత్యంత దారుణంగా చంపాడు. తనను దూరం పెట్టి సంబంధాన్ని తెంచుకోవాలనుకుందని, అందుకే పొడిచి చేంపేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. ఇది విన్న పోలీసులు, బాధితురాలి కుటుంబ సభ్యులు. ఈ ఘటన ఇద్దరు పిల్లలకు అమ్మ లేకుండా చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వివాహేతర సంబంధాలు కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. అనేకమంది చావులకు కారణమై కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. అనాలోచితంగా చేసే తప్పులకు అభం శుభం తెలియని చిన్నారులు అనాథలుగా మారుతున్నారు. ఇలాంటి ఘటనే కర్ణాటకలోని బెంగళూరులో వెలుగులోకి వచ్చింది. ఓ వివాహితను ఆమె ప్రియుడు అతి కిరాతకంగా 17 సార్లు పొడిచి చంపాడు. చివరిసారి కలుదామని పిలిచి మరీ మహిళను పొట్టనపెట్టుకున్నాడు. ఆమె ఇద్దరు కుమార్తెలను అనాథలను చేశాడు. అయితే హత్య తర్వాత నిందితుడు అన్న మాటలు అందరినీ షాక్‌కు గురిచేస్తున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. బెంగుళూరులోని బాణశంకరి పరిధిలో హేమ్మిగేపుర ప్రాంతానికి చెందిన హరిణి (33), దేసేగౌడ (41) భార్యాభర్తలు. 2012లో పెళ్లైన ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబం, బాధ్యతలు, పిల్లలు.. ఇవన్నీ హరిణి జీవితంలో భాగమయ్యాయి. సాఫీగా సాగుతున్న జీవితంలోకి మూడేళ్ల క్రితం ఓ వ్యక్తి ప్రవేశించాడు.మూడు సంవత్సరాల క్రితం ఒక జాతరలో కామన్ ఫ్రెండ్ ద్వారా హరిణికి.. యశాస్ (25) అనే టెకీతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా వివాహేతర సంబంధానికి దారితీసింది. తరచుగా యశాస్‌ను కలుస్తూ, తన సంసార జీవితాన్ని పక్కన పెడుతూ వచ్చింది హరిణి. అయితే ఈ విషయం హరిణి భర్త, కుటుంబ సభ్యులకు తెలియగా.. వారు షాక్‌కు గురయ్యారు. కౌన్సిలింగ్ ఇచ్చి.. బంధాలు, విలువలు, కుటుంబ గౌరవం గురించి వివరించారు. హరిణి కూడా తన తప్పును తెలుసుకుని.. గత రెండు నెలలుగా యశాస్‌ను కలవడం మానేసింది. అందరిలాగే తన జీవితాన్ని సంతోషంగా గడపాలని నిర్ణయించుకుంది.ఈ క్రమంలో చివరిసారిగా కలుద్దామని హరిణిని.. యహాస్ అడిగాడు. అందుకు నిరాకరించిన హరిణి.. తన భర్త విషయం తెలిసిపోయిందని, మరోసారి కలవలేనని చెప్పింది. యశాస్ చాలా సేపు ప్రయత్నించి హరిణిని ఒప్పించాడు. దీంతో ఈ నెల 6వ తేదీన పూర్ణ ప్రజ్ఞ లేఅవుట్‌లోని ఓయో హెూటల్‌లో యశాస్, హరిణి కలుసుకున్నారు. హరిణి తనతో బంధం తెంచుకుంటుందని కోపోద్రిక్తుడైన యశాస్.. ముందుగానే తెచ్చుకున్న కత్తితో ఆమెను 17 సార్లు పొడిచి అత్యంత దారుణంగా హత్య చేశాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు చేపట్టారు. యశాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. తనకు వివాహేతర సంబంధం ముగించడం ఇష్టం లేదని, అందుకే హరిణిని హత్య చేశానని నేరం అంగీకరించాడు యశాస్. అతడి సమాధానం బాధితురాలిని కుటుంబ సభ్యులను మరింతగా కుంగదీసింది. ఓ వ్యక్తి స్వార్థంతో క్షణికావేశంలో చేసిన తప్పు.. ఇద్దరు పిల్లలకు తల్లిని దూరం చేసింది.

## 146 కోట్లకు భారత జనాభా.. తగ్గిన ఫెర్టిలిటీ రేటు: ఐక్యరాజ్యసమితి నివేదిక




**న్యూఢిల్లీ-నవభూమి:** 2025 సంవత్సరంలో భారత దేశ జనాభా 146 కోట్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక రిలీజ్ చేసింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో తెలిపారు. దేశంలో పునరుత్పత్తి శాతంపడిపోయినట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. యూఎన్ఎఫ్‌పీఏ 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్టులో ఈ విషయాన్ని తెలిపారు. లక్షల సంఖ్యలో జనం ఫెర్టిలిటీ లక్ష్యాలను అందుకోవడం లేదని ఆ రిపోర్టులో చెప్పారు. ఇది నిజమైన సంక్షోభంగా మారుతోందని, దీనికి గల కారణాలు కూడా భిన్నంగా ఉన్నాయని, శృంగారం.. కాంట్రాసెప్షన్, ఫ్యామిలీ అంశాల్లో అవగాహన మారడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు ఆ రిపోర్టులో తెలిపారు.భారత్‌లో ఫెర్టిలిటీ రేటు తగ్గిందని, ఆ రేటు 1.9 శాతానికి తగ్గినట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ రేటు కనీసం 2.1గా ఉండాల్సి ఉంది. అంటే భారతీయ మహిళలు సగటున తక్కువ మంది పిల్లలకు జన్మనిస్తున్నట్లు అంచనా వేశారు. బర్త్ రేట్ స్లోగానే ఉన్నా.. దేశంలో యువత జనాభా బాగానే ఉన్నట్లు పేర్కొన్నారు. 0 నుంచి 14 ఏళ్ల వారి సంఖ్య 24 శాతంగా, 10 నుంచి 19 ఏళ్ల వారి సంఖ్య 17 శాతంగా, 19 నుంచి 24 వరకు 26 శాతంగా ఉన్నట్లు తేల్చారు. 15 నుంచి 64 ఏళ్ల వర్కింగ్ గ్రూపులో ఉన్నవారి సంఖ్య 68 శాతంగా ఉన్నట్లు తెలిసింది. 65 ఏళ్లు దాటిన వారి సంఖ్య ఏడు శాతంగా ఉంది. అయితే భవిష్యత్తులో వయోవృద్ధుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.2025లో పుట్టిన వారి జీవన కాల అంశాన్ని నిర్ధారించారు. సగటున మగవాళ్లు 71 ఏళ్లు, ఆడవాళ్లు 74 ఏళ్లు బ్రతికే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. భారత జనాభా త్వరలో 150 కోట్లకు చేరుకుంటుందని, ఆ తర్వాత 170 కోట్ల వరకు వెళ్తుందని, అయితే మరో 40 ఏళ్లలో ఆ జనాభా తరుగుదల స్టార్ట్ అవుతుందని రిపోర్టులో పేర్కొన్నారు.

## చైనా మాకు శత్రువే.. రష్యా గూఢచారి నివేదిక లీక్!



**బెంగళూరు-నవభూమి:** విస్తరణవాద కాంక్షతో రగిలిపోయే చైనా పొరుగు దేశాల భూభాగాలను తనవి చెప్పుకుంటూ కయ్యానికి కాలుదువ్వుతోంది. ప్రస్తుతం భారత్ సరిహద్దుల్లో వివాదం కొనసాగుతోంది. అయితే, రష్యా సరిహద్దు ప్రాంతాలపై కూడా డ్రాగన్ కన్నేయడం గమనార్హం. మిత్రుడిలా నటిస్తూనే వెనుక నుంచి రష్యాకు గోతులు తీస్తోంది. స్వయంగా ఈ విషయాన్ని మాస్కో గూఢచారి సంస్థ నివేదిక బయటపెట్టింది. ఈ నేపథ్యంలో చైనాతో చాలా అప్రమత్తంగా ఉండాలని, తమ భూభాగంపై నిఘా పెట్టిందని పేర్కొంటూ నివేదికను వెల్లడించింది.

చైనాతో రాసుకుపూసుకుని తిరుగుతున్నట్టు కనిపించే రష్యా.. డ్రాగన్‌ను తమకు ప్రమాదికారిగా భావిస్తుందా? బీజింగ్‌ను మాస్కో అస్సలు నమ్మడం లేదా? అంటే అవుననంటోంది క్రెమ్లిన్ గూఢచారి సంస్థ నివేదిక. చైనా, రష్యా అధ్యక్షులు జీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్‌లను ప్రపంచం మొత్తం మిత్రులుగా చూస్తున్నప్పటికీ రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ అంతర్గత నివేదిక చైనా పట్ల మాస్కోకు పెరుగుతున్న సందేహాన్ని బహిర్గతం చేసింది. ది న్యూయార్క్ టైమ్స్‌కు చిక్కిన ఎనిమిది పేజీల రహస్య నివేదికలో చైనాను 'శత్రువు'గా పేర్కొనడం గమనార్హం.రష్యా గూఢచారి సంస్థ ఎఫ్ఎస్బీలోని సీక్రెట్ యూనిట్ తయారు చేసిన ఈ నివేదిక ప్రకారం.. రష్యా రహస్యాలను చైనా గణనీయంగా చోరీ చేస్తోంది.. శక్తివంతమైన మిలిటరీ టెక్నాలజీపై బీజింగ్ కన్నేసిందని, అలాగే అసమ్మతి తెలిపే రష్యా శాస్త్రవేత్తలను ఆకర్షించి గూఢచర్యానికి ప్రయత్నిస్తోందని హెచ్చరించింది. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం.. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా సైనిక కార్యకలాపాలపై నిఘా పెట్టి, పశ్చిమ దేశాల ఆయుధాలు, వ్యూహాలపై సమాచారం సేకరిస్తోంది. ఇక, రష్యా, ఇండియా, చైనా త్రైపాక్షిక కూటమిపునరుద్ధరణకు అడుగులు పడుతోన్న తరుణంలో ఈ నివేదిక రావడం గమనార్హం.

**రష్యా భూభాగంపై కన్నేసిన చైనా?**

రష్యా పొరుగు దేశంగా ఉన్న చైనా.. కొంతమంది మత బోధకులు, పరిశోధకుల ద్వారా సరిహద్దు ప్రాంతాలపై హక్కులను క్లెయిమ్ చేసేందుకు ప్రణాళికలు వేస్తోందని నిఘా నివేదిక పేర్కొంది. ముఖ్యంగా రష్యా-చైనా సరిహద్దులోని తక్కువ జనసాంద్రత ప్రాంతాలపై శాస్త్రీయ న్యాయాన్ని ఏర్పరచేందుకు అకడమిక్ పరిశోధనలను చైనో వినియోగిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధంలో ఇటీవల రష్యాకు భారీ నష్టం జరిగిన విషయం తెలిసిందే. కీవ్ డ్రోన్ దాడుల్లో 40కిపైగా టీ-95 యూ బాంబర్ విమానాలు ధ్వంసమయ్యాయి.

**ఆర్కిటిక్‌లోనూ చైనా గూఢచర్యం**

నివేదిక ప్రకారం, మైనింగ్ కంపెనీలు, విశ్వవిద్యాలయ పరిశోధన కేంద్రాల రూపంలో ఆర్కిటిక్ ప్రాంతంలోనూ చైనా గూఢచర్యానికి పాల్పడుతోంది.

**ఎంటాంట్-4**

ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి ముందు.. చైనా గూఢచారులను నియంత్రించేందుకు ఉద్దేశించి 'ఎంటాంట్-4' అనే కొత్త ప్రోగ్రామ్‌ను రష్యా ఆమోదించింది. ఈ ఆపరేషన్ పేరే చైనాతో ఉన్న స్నేహ బంధాన్ని వ్యంగ్యంగా గుర్తు చేస్తోంది.


**వీచాట్‌పై నిఘా..** చైనా సోషల్ మీడియా వీచాట్ యాప్ వినియోగదారులపై నిరంతర నిఘా పెట్టాలని రష్యా గూఢచారి సంస్థ ఆదేశించింది. ఫోన్లను హ్యాక్ చేయడం, వాటి సమాచారం విశ్లేషణ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ టూల్‌ను ఉపయోగిస్తున్నట్టు నివేదిక వెల్లడించింది.బయటకు చైనా, రష్యాలు మిత్రులుగా కనిపించినా, వాస్తవికంగా బీజింగ్ మీద రష్యా తీవ్రమైన అనుమానాలు పెంచుకుంటోందని ఈ లీక్ స్పష్టంచేస్తోంది. ఈ పరిస్థితి భవిష్యత్తులో ఈ రెండు శక్తివంతమైన దేశాల మధ్య సంబంధాలను ప్రభావితం చేయనుంది. ఇటీవల కాలంలో పుతిన్, జిన్‌పింగ్‌లు తరుచూ కలుసుకోవడంతో ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో చైనా సాయం చేస్తోందనే వార్తలు వెలువడ్డాయి. కానీ, యుద్ధంపైనే చైనా నిఘా ఉంచినట్టు సీక్రెట్ డాక్యుమెంట్ ప్రస్తావించడం గమనార్హం.

## రానున్న 3 రోజులు తీవ్ర వేడి గాలులు.. ఢిల్లీకి ఐఎండీ రెడ్ అలర్ట్



**ఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న మూడు రోజులు రాజధానిలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. గురువారం వరకూ వేడిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు 44 నుంచి 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, సాయంత్రం సమయంలో వాతావరణం చల్లబడుతుందని తెలిపింది. వారాంతంలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.కాగా, సోమవారం ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సఫ్దర్‌జంగ్‌లో 43.4 డిగ్రీల సెల్సియస్, పాలెంలో 44.3 డిగ్రీల సెల్సియస్, లోధి రోడ్డులో 43.3 డిగ్రీల సెల్సియస్, రిడ్జ్‌లో 44.9 డిగ్రీలు, అయా నగర్‌లో 45.3 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో నిన్న రాజధానిలో ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# జంతు ప్రేమికుడు మృతి.. అంత్యక్రియల్లో కన్నీళ్లు పెట్టిన వానరం.



**దేవగఢ్-నవభూమి:** అతడికి జంతువుల అంటే ఎంతో ఇష్టం. వాటికి రొట్టెలు, ఆహారం అందిస్తూ.. కష్టం వస్తే విలవిలాడిపోయేవాడు. ఎవరైనా వాటికి హాని తలపెట్టే ప్రయత్నం చేసినా అడ్డుకుని.. వారించేవాడు. మూగజీవాలను ఎంతో ప్రేమగా చూసుకునే అతడు కన్నుమూయడంతో చుట్టుపక్కల వారు చివరి చూపుకోసం తరలివచ్చారు. ఘనంగా వీడ్కోలు పలికారు. కానీ, ఇంతలోనే ఓ జంతువు అతడి అంత్యక్రియులకు హాజరైన అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన ఝార్ఖండ్‌లో రెండు రోజుల కిందట చోటుచేసుకుంది. ఎవరైనా చనిపోతే కడసారి చూపునకు బంధువులు, స్నేహితులు, శ్రేయాభిలాషులు తరలి వస్తారు. అయితే ఓ జంతు ప్రేమికుడు కన్నుమూస్తే.. అతడి భౌతిక కాయాన్ని చూసేందుకు వానరం కూడా వచ్చి... గంటల తరబడి అక్కడే మౌనంగా కన్నీళ్లు కార్చింది. అంతేకాదు, అంతిమ యాత్రలోనూ పాల్గొని తుది వీడ్కోలు పలికింది. జంతు ప్రేమికుడి అంత్యక్రియల్లో కొండముచ్చు పాల్గొన్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లో వెళ్తే.. ఝార్ఖండ్‌లోని దేవగఢ్ జిల్లాలోని బ్రాంసోలి గ్రామానికి చెందిన మున్నా సింగ్‌కు మూగజీవాలంటే ఎంతో అభిమానం. జంతువులు, కోతులు, కొండముచ్చులను ఎంతో ప్రేమగా చూసుకుంటూ.. వాటికి ఆహారం అందించేవారు. వాటిపై ఎవరైనా దాడికి ప్రయత్నిస్తే అడ్డుకుని.. వారించేవారు.హనుమంతుడికి పరమ భక్తుడైన మున్నా సింగ్.. జంతువులను తన కుటుంబసభ్యుల్లా భావించేవాడు. మున్నాసింగ్ అనారోగ్యంతో చనిపోగా.. భౌతిక కాయాన్ని ఇంటి బయటపెట్టారు. బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కలవారు మున్నా సింగ్ భౌతిక కాయాన్ని చూసేందుకు తరలివచ్చారు. ఝార?ండ్ మాజీ మంత్రి రణధీర్ సింగ్ కూడా మున్నా సింగ్ మృతదేహానికి నివాళులర్పించారు. ఈ క్రమంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా ఎక్కడ నుంచే ఒక కొండముచ్చు వచ్చి పాడెపై ఉన్న మున్నా సింగ్ మృతదేహం వద్ద కూర్చుంది. అనంతరం భౌతిక కాయంపై కప్పి ఉన్న కాషాయ రంగు వస్త్రాన్ని పైకి ఎత్తి తదేకంగా ముఖాన్ని చూసింది.



## రోదసి యాత్రకు శుభాంశు శుక్లా.. ఆల్‌ది బెస్ట్ చెప్పిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్‌కు చెందిన ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల (1984) తర్వాత భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు సిద్ధమైన విషయం తెలిసిందే. అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ 'యాక్సియమ్' చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్-4' మిషన్‌లో భాగంగా రేపు ఆయన నింగిలోకి దూసుకెళ్లనున్నారు. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ (ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. తద్వారా రోదసి యాత్ర చేపట్టిన రెండో భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నారు.
ఈనేపథ్యంలో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుభాంశుతో వీడియో కాల్‌లో మాట్లాడారు. రోదసి యాత్రకు వెళ్తున్న శుభాంశుకు ఆల్‌ది బెస్ట్ చెప్పారు. అంతరిక్ష యాత్ర సురక్షితంగా, విజయవంతంగా పూర్తికావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారత అంతరిక్ష చరిత్రలో శుభాంశు కొత్త అధ్యాయం లిఖించాలని ఆకాంక్షించారు. వీరి మధ్య జరిగిన వీడియో కాల్ సంభాషణకు సంబంధించిన ఫొటోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. రోదసియాత్రకు సిద్ధమవుతున్న గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు అతడి బృందానికి శుభాకాంక్షలు తెలిపింది.

## దేశంలో తగ్గుతున్న పేదరికం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో పేదరికం క్రమంగా తగ్గుతోందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నివేదిక స్పష్టం చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 5.3 శాతంగా ఉన్న పేదరికం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4.6 శాతానికి తగ్గిందని ఎస్బీఐ తన రిపోర్టులో తెలిపింది. దేశంలో పేదరికం విషయంలో ఎస్బీఐ నివేదిక, ప్రపంచ బ్యాంక్ నివేదిక దాదాపు ఒకే విధంగా ఉన్నాయి.ప్రపంచ బ్యాంక్ కూడా దేశంలో పేదరికం క్రమంగా తగ్గుతోంది. 2023లో 5.3 శాతంగా ఉన్న పేదరికం ఇప్పుడు 4.6 శాతానికి తగ్గిందని తెలిపింది. పేదరిక నిర్మూలనలో దేశం పురోగతి సాధిస్తున్నదనడానికి ఇది నిదర్శనమని ఎస్బీఐ పేర్కొంది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో దేశంలో పేదరికం 27.1 శాతంగా ఉండెనని ఎస్బీఐ తన రిపోర్టులో పేర్కొంది.ఇదిలావుంటే ప్రపంచ బ్యాంక్ ఇటీవల గ్లోబల్ పావర్టీ లైన్‌ను సవరించింది. గతంలో రోజుకు 2.15 అమెరికా డాలర్ల కంటే తక్కువ సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణించగా.. ఇప్పుడు దాన్ని మూడు డాలర్లకు పెంచింది. అంటే రోజుకు రూ.260 కంటే తక్కువ సంపాదన కలిగి వారిని పేదలుగా పరిగణలోకి తీసుకుంది.ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. 2011-12లో దేశంలోని మొత్తం నిరుపేదల్లో 65 శాతం మంది కేవలం ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఉన్నారు. 2011-12లో రూరల్ ఇండియాలో 18.4 శాతం నిరుపేదరికం ఉండగా.. 2022-23లో అది 2.8 శాతానికి తగ్గింది. అదేవిధంగా 2011-12లో అర్బన్ ఇండియాలో 10.7 శాతం నిరుపేదరికం ఉండగా.. 2022-23 నాటికి అది 1.1 శాతానికి దిగివచ్చింది.

## రేణుకా డ్యామ్ నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్.. 2030 నాటికి డ్యామ్ సిద్ధం



**న్యూఢిల్లీ-నవభూమి:** రేణుకా డ్యామ్ నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం అటవీ శాఖ అనుమతులు ఇచ్చింది. సుమారు 6947 కోట్లతో ఈ బహుళ ప్రయోజనాల డ్యామ్‌ను నిర్మించనున్నారు. ఢిల్లీతో పాటు ఎన్సీఆర్ ప్రాంతంలో నీటి కష్టాలను తీర్చేందుకు ఈ డ్యామ్ పనులు చేపట్టారు. హిమాచల్ ప్రదేశ్‌లోని సిర్‌మౌర్ జిల్లాలో ఉన్న గిరి నదిపై ఈ డ్యామ్‌ను నిర్మించనున్నారు. 2021 డిసెంబర్‌లోనే ప్రధాని మోదీ దీనికి శంకుస్థాపన చేశారు.ండో దశ అనుమతలను కేంద్ర పర్యావరణ శాఖ ఇచ్చేసింది. ఫారెస్ట్ క్లియరెన్స్ వల్ల 909 హెక్టార్ల అటవీ భూమిని డ్యామ్ నిర్మాణం కోసం వాడనున్నారు. ప్రస్తుతం డ్యామ్ నిర్మాణం కోసం భూసేకరణ ముగిసింది. టెక్నికల్ డిటేల్స్‌ను అధికారులు ప్రాసెస్ చేస్తున్నారు. యమునా నదికి.. గిరి ఉపనది. అయితే మొదట మూడు 1.5 కిలోమీటర్ల డైవర్షన్ టన్నెల్స్ తాత్కాలికంగా నిర్మిస్తారు. 148 మీటర్ల ఎత్తు ఉండే ఈ డ్యామ్ ప్రాంతం పూర్తిగా రాళ్లతో నిండి ఉంది. 2030 నాటికి ఈ డ్యామ్ వినియోగంలోకి రానున్నది.రేణుకా డ్యామ్ నిర్మాణం వల్ల 41 గ్రామాలు, 7 వేల మంది ప్రజలు, 346 కుటుంబాలపై ప్రభావం పడనున్నది. మొత్తం 1508 హెక్టార్ల నేల డ్యామ్ నీటిలో మునగనున్నది. దీంట్లో 1231 హెక్టార్ల వ్యవసాయ భూమి, 909 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ భూములు, 49 ఎకరాల రేణుకా వన్యప్రాణుల సంరక్షణా కేంద్రం మునగనున్నాయి. రేణుకా డ్యామ్ ప్రాజెక్టు కోసం 24 కిలోమీటర్ల టన్నెల్‌ను నిర్మించనున్నారు.ఢిల్లీ నగర ప్రజలకు నీటిని అందించే రీతిలో డ్యామ్‌ను డిజైన్ చేస్తున్నారు. ఆ నగరానికి 23 క్యూసెక్కుల నీటిని నికరంగా సరఫరా చేయనున్నారు. అలాగే వర్షాకాలం సమయంలో వరదను నియంత్రించే రీతిలో డ్యామ్ కట్టనున్నారు.

## నౌకలో అగ్నిప్రమాదం..

### 18 మందిని మంగళూరు పోర్టుకు తరలించిన ఐఎన్ఎస్ సూరత్



**కన్నూరు-నవభూమి:** ఎంవీ వాన్ హాయ్ 503 సింగపూర్ నౌక కేరళ తీరంలో అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ నౌకలోని 22 మంది సిబ్బందిలో 18 మందిని భారత నావికాదళం, కోస్ట్‌గార్డ్ రక్షించాయి. వారిని భారత నావికాదళ నౌక ఐఎన్ఎస్ సూరత్ లో మంగళూరు పోర్టు కు సురక్షితంగా తరలించారు. ఆ 18 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన 16 మందికి స్వల్ప గాయాలైనట్లు చెప్పారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కుంటికానలోని ఏజే ఆసుపత్రికి తరలించారు.రక్షణ శాఖ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 9.20 గంటలకు కన్నూరు జిల్లాలోని అజిక్కల్ పోర్టు సమీపంలో కంటెయినర్ పేలడంతో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ నౌకలోని 22 మంది సిబ్బందిలో 18 మంది సముద్రంలోకి దూకేశారు. వీరిని భారత నావికాదళం, కోస్ట్‌గార్డ్ రక్షించాయి. వీరిని ఐఎన్ఎస్ సూరత్‌లో మంగళూరు పోర్టుకు తరలిస్తున్నారు. మరో నలుగురు గల్లంతయ్యారు. మండే స్వభావం గల ఘన, ద్రవ పదార్థాలు, విషపూరిత పదార్థాలు ఈ నౌకలోని కంటెయినర్లలో ఉన్నాయి. ఈ నౌకలోని సిబ్బందిలో భారతీయులు లేరు. వీరంతా చైనా, ఇండోనేషియా, థాయ్‌లాండ్ తదితర దేశాలకు చెందినవారు. ఇది శ్రీలంకలోని కొలంబో నుంచి ముంబైలోని నవ సేవకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## ఆలయాల్లో ప్లాస్టిక్ నిషేధం.. ఆగస్టు 15 నుంచి సంపూర్ణంగా అమలు

**బెంగళూరు-నవభూమి:** రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ఆగస్టు 15నుంచి ప్లాస్టిక్ కవర్ల నిషేధం సంపూర్ణంగా అమలు చేస్తామని దేవదాయశాఖ మంత్రి రామలింగారెడ్డి పేర్కొన్నారు.

మంగళవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన మంత్రి.. ఆలయాలకు వచ్చే భక్తులు ఇకపై ఎటువంటి ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించరాదన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మూడు నెలల్లో 1,253 ఆలయాలకు సంబంధించి 11,322 ఆస్తులను గుర్తించామన్నారు.

# భారత్-మాల్దీవులు వివాదం ముగిసినట్లేనా



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎన్నో ఏళ్లుగా భారత్, మాల్దీవులు మధ్య స్నేహపూర్వక, వ్యూహాత్మక సంబంధాలు కొనసాగుతున్నాయి. అయితే మాల్దీవులు అధ్యక్షుడిగా మహమ్మద్ ముయిజ్జు వచ్చిన తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు చెడిపోయాయి. మాల్దీవుల్లో ఉన్న భారత దళాలను కూడా మహమ్మద్ ముయిజ్జు వెనక్కి పంపించారు. భారత పర్యాటకం, ప్రధాని మోదీపై మాల్దీవులు నేతలు చేసిన వ్యాఖ్యలు, అధ్యక్షుడు వ్యవహరించిన తీరు.. తీవ్ర దుమారం రేపింది. అయితే అందుకు మాల్దీవులు భారీగా మూల్యం చెల్లించుకుంది. భారత పర్యాటకులు ఇచ్చిన షాక్‌కు మాల్దీవులు టూరిజం భారీగా పతనం అయింది. దీంతో దిద్దుబాటు చర్యలకు దిగిన మాల్దీవులు.. భారత్‌తో సత్సంబంధాలు మెరుగుపంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఆ తర్వాత "ప్లీజ్ మా దేశానికి రండి" అంటూ భారతీయులను వేడుకుంది. ఆ తర్వాత మాల్దీవులు రోజురోజుకూ అప్పుల్లో కూరుకుపోతున్న సమయంలో భారత్‌ను సహాయం కోసం అర్థించింది. ఇక ప్రధాని మోదీని మాల్దీవుల్లో పర్యటించాలంటూ ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఆహ్వానం మేరకు వచ్చే నెలలో ఆ దేశానికి వెళ్లనున్నారు. మోదీ టూర్‌కు బాలీవుడ్ నటి కత్రినా కైఫ్‌ను మాల్దీవులకు గ్లోబల్ టూరిజం అంబాసిడర్‌గా నియమించడం గమనార్హం.చాలా కాలంగా మిత్ర దేశాలుగా ఉన్న భారత్, మాల్దీవులు.. 2023 మాల్దీవులు అధ్యక్ష ఎన్నికల తర్వాత పూర్తిగా మారిపోయాయి. ఆ ఎన్నికల్లో మహమ్మద్ ముయిజ్జు అధికారంలోకి రాగా.. భారత్ వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ.. అదే సమయంలో చైనాకు అనుకూల వ్యక్తిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించారు. దీంతో భారత్, మాల్దీవులు మధ్య సంబంధాలు దెబ్బతినడం ప్రారంభమైంది. అయితే 2024 జనవరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లక్షద్వీప్‌లో పర్యటించి.. అక్కడ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. అక్కడే వివాదం మొదలైంది. ఆ సమయంలో మాల్దీవులు మంత్రులుగా ఉన్న మల్షా షరీఫ్, మరియం షియునా, అబ్దుల్లా మహ్జూమ్ మాజిద్‌లు.. సోషల్ మీడియాలో భారత్‌కు వ్యతిరేకంగా, ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి.
మాల్దీవుల్లో ఉన్న భారత సైనిక సిబ్బందిని ఉపసంహరించుకోవాలని మహమ్మద్ ముయిజ్జు ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ రెండు దేశాల మధ్య రక్షణ సహకారంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. మాల్దీవుల్లో భారత సైనికులు ప్రధానంగా మానవతా సహాయం, రక్షణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అయితే 2025 మే నెల నాటికి భారత సైనిక సిబ్బంది స్థానంలో సామర్థ్యం కలిగిన భారతీయ సాంకేతిక సిబ్బందిని నియమిస్తామని మోదీ సర్కార్ ప్రకటించింది.అంతేకాకుండా మాల్దీవులపై చైనా పెరుగుతున్న చైనా ప్రభావం కూడా రెండు దేశాల మధ్య దూరానికి ఒక ప్రధాన కారణం. మాల్దీవుల్లో గత ప్రభుత్వాలు ముఖ్యంగా అబ్దుల్లా యామీన్ హయాంలో.. చైనాకు బాగా దగ్గరయ్యాయి. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో చేరి.. భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు చైనా కంపెనీలకు అప్పగించింది. దీంతో మాల్దీవులను చైనా అప్పుల ఊబిలోకి నెట్టింది. హిందూ మహాసముద్రం ప్రాంతంలో భారత్‌కు వ్యూహాత్మకంగా కీలకంగా ఉన్న మాల్దీవులపై చైనా ప్రభావం పెరుగుతుండటం భారత్‌కు తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారింది.అయితే చేసిన తప్పు తెలుసుకున్న మాల్దీవులు భారత్‌తో వివాదాన్ని ముగించి.. మళ్లీ మిత్ర దేశంగా మారాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే కొన్ని కీలక అడుగులు వేస్తోంది. గత నెలలోనే మాల్దీవుల విదేశాంగ మంత్రి భారత విదేశాంగ మంత్రితో సమావేశం అయ్యారు. భారత్‌తో బలమైన సంబంధాలను కోరుకుంటున్నాయని ఈ సందర్భంగా మాల్దీవులు స్పష్టం చేసింది. ఇక అదే సమయంలో మాల్దీవుల ఆర్థిక వ్యవస్థకు భారత్ ఇప్పటికీ ముఖ్యమైన సాయాన్ని అందిస్తోంది. 2024లో మాల్దీవులకు 400 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.3500 కోట్ల సహాయంతోపాటు రూ.3 వేల కోట్ల ద్వైపాక్షిక కరెన్సీ స్వాప్‌ను అందించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాల్దీవుల కోసం 100 మిలియన్ డాలర్లు అంటే రూ.856 కోట్ల ట్రెజరీ బిల్లులను కూడా రోల్‌ఓవర్ చేసింది.కత్రినా కైఫ్ మాల్దీవులకు గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైనట్లు.. మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ మంగళవారం ఒక ప్రకటన వెలువరించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిస్టులను తమ దేశానికి రప్పించేందుకు విజిట్ మాల్దీవ్స్ పేరుతో ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రచారాన్ని తాజాగా ఆ దేశం మొదలుపెట్టింది. దీనిలో భాగంగానే కత్రినా కైఫ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్లు వెల్లడించింది. ఇక తనను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కత్రినా కైఫ్ సంతోషం వ్యక్తం చేశారు. మాల్దీవులకు బ్రాండ్ అంబాసిడర్ కావడం చాలా ఆనందంగా ఉందని.. 'మాల్దీవులు సహజ సౌందర్యానికి, ప్రశాంతతకు నిలయమని పేర్కొన్నారు. మాల్దీవులకు టూరిస్టులను పెంచేందుకు తన ప్రయత్నం చేస్తానని కత్రినా కైఫ్ తెలిపారు.అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. మాల్దీవులు పర్యటనకు ముందు ఆ దేశం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోదీ.. జులై నెలలో మాల్దీవుల్లో పర్యటించనున్నారు. ఇటీవల భారత్, మాల్దీవుల మధ్య దౌత్య సంబంధాలు బలోపేతం అవుతున్న వేళ.. 2024లో మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు తమ దేశంలో పర్యటించాలని ప్రధాని మోదీని ఆహ్వానించారు. అయితే ఆ ఆహ్వానాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు.. జులైలో మాల్దీవులకు ప్రధాని మోదీ వెళ్లనున్నట్లు ఇటీవల టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించింది.

## ఆ ఒక్కటి మార్చుంటే.. హనీమూన్ కేసు బయటకొచ్చేదే కాదు



మేఘాలయలోని షిల్లాంగ్‌కు హనీమూన్‌కు అని వెళ్లి భర్తను చంపేసిన కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పెళ్లైన తర్వాత భర్తను హనీమూన్‌కు తీసుకెళ్లి అక్కడ కిరాయి హంతకులతో భర్తను హత్య చేయించినట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. చాలా పకడ్బందీగా, అంతా ప్లాన్ ప్రకారం చేసినప్పటికీ సోనమ్ చేసిన ఒకే ఒక్క తప్పుతో ప్లాన్ మొత్తం తారుమారు అయినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయింది. ముఖ్యంగా హత్య చేయమని మాత్రమే సూపారీ ఇచ్చిన సోనమ్.. ఎలా చేయాలో చెప్పకపోవడం వల్లే జైలుకు వెళ్లాల్సి వచ్చినట్లు తెలుస్తోంది.రాజా రఘువంశీని హనీమూన్‌కు పక్కా ప్లాన్ ప్రకారం ఒప్పంచింది సోనమ్. హత్యకు సంబంధించిన అన్ని వ్యవహారాలు ప్లాన్ ప్రకారమే పకడ్బందీగా చేసుకుంది. అయితే కిరాయి హంతకులు హత్యకు ఉపయోగించిన పదునైన ఆయుధంతోనే అంతా తారుమారు అయినట్లు తెలుస్తోంది. సాధారణంగా అలాంటి పదునైన ఆయుధాలను మేఘాలయలో ఉపయోగించరని, దాని వల్ల బయటి వ్యక్తి ప్రమేయం ఉందని తమకు అనుమానం వచ్చినట్లు పోలీసు అధికారి వెల్లడించారు. ఆ తర్వాతే సోనమ్ కాల్ రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. హత్యకు ముందు సుపారీ ఇచ్చిన వ్యక్తుల్లో ఒకరిని సోనమ్ కాంటాక్ట్ చేసిందని గుర్తించినట్లు చెప్పారు.రాజా, సోనమ్ ఆచూకీ గల్లంతు కావడానికి ముందు ఆమె ఫోన్ లొకేషన్‌తో, నిందితుల ఫోన్ లొకేషన్ మ్యాచ్ అయినట్లు అధికారులు వెల్లడించారు. కేసు విచారణలో భాగంగా పోలీసు కస్టడీలో ఉన్న సోనమ్ సహా మిగతా నిందితులను మేఘాలయకు తీసుకెళ్తున్నారు. మరోవైపు ప్రధాన నిందితుడిగా ఉన్న కుశ్వాహా మేఘాలయకు వెళ్లకుండానే.. హత్యకు ప్లాన్ చేశాడు. ఆ సమయంలో సోనమ్‌తో టచ్‌లో ఉన్నాడని తెలిపారు. అయితే.. రఘువంశీని తాను చంపించలేదని, తననే ఎవరో కిడ్నాప్ చేశారని సోనమ్ చెప్పడం గమనార్హం. ముగ్గురు పురుషులతో ఆమె వెళ్తున్నప్పుడు చూశానని స్థానిక గైడ్ వెల్లడించడం ఈ కేసులో కీలకంగా మారిన సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ-సోనమ్‌కు మే 11వ తేదీన వివాహం జరిగింది. 20వ తేదీన హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే వారు మొదట జమ్మూకశ్మీర్‌కు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారు. కానీ అక్కడ పహల్గాం ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. దీంతో వారు మేఘాలయకు తమ హనీమూన్ ప్లాన్ మార్చుకున్నారు. అక్కడే రెండ్రోజుల తర్వాత వారి ఆచూకీ గల్లంతైంది. జూన్ 2వ తేదీన రాజా రఘువంశీ మృతదేహం లభ్యమైంది. ఒక పదునైన ఆయుధంతో అతడి తలపై రెండుసార్లు కొట్టినట్లు పోస్టుమార్టం రిపోర్టులో తేలింది. సోనమ్ బాయ్‌ఫ్రెండ్ అని చెప్తున్న రాజ్ కుశ్వాహా మే 18వ తేదీన ఈ హత్యకు ప్రణాళిక వేశాడని ఇండోర్ పోలీసు ఉన్నతాధికారి రాజేశ్ దండోతియా వెల్లడించారు.

## కన్నీటి పర్యంతమవుతున్న రాజ్ కుశ్వాహా తల్లి



మేఘాలయ హనీమూన్ హత్య కేసులో ఇప్పటికే పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. ముఖ్యంగా నేరుగా హత్యలో పాల్గొన్న ముగ్గురు నిందితులు సహా మృతుడు రాజా రఘువంశీ భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుశ్వాహాలు ఇందులో ఉన్నారు. అయితే ఇంటి దగ్గరే ఉండి ప్లాన్ అంతా నడిపించినట్లు భావిస్తున్న రాజ్ కుశ్వాహాకు.. ఈ కేసుతో ఎలాంటి సంబంధమూ లేదని అతడి తల్లి సావిత్రి కుశ్వాహా చెబుతోంది. కన్నీటి పర్యంతం అవుతూనే తన కుమారుడు వట్టి అమాయకుడిని వివరిస్తోంది. అతడికి కేవలం 20 ఏళ్ల వయసు మాత్రేనని.. హత్య చేసేంత రాక్షసత్వం అతడిలో లేదని పేర్కొంటుంది. తన కొడుకును కావాలనే ఈ కేసులో ఇరికిస్తున్నారని.. వెంటనే విడుదల చేయాలని డిమాంచ్ చేస్తున్నారు.మేఘాలయ హనీమూన్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కుశ్వాహా తల్లి సావిత్రి కుశ్వాహా మీడియాతో మాట్లాడుతూ.. "నా కొడుకు ఈ హత్య చేయలేదు. అతడికి కేవలం 20 ఏళ్లు. వాడే నా సర్వస్వ. నా కొడుకు సోనమ్ సోదరుడి ఫ్యాక్టరీలో పని చేశాడు. అతడిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నా కొడుకు నిర్దోషి అని నిరూపించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అతడు నిజంగా నిర్దోషి" అని తెలిపారు. అలాగే రాజ్ కుశ్వాహా సోదరి కూడా మాట్లాడుతూ.. తన సోదరుడు నిర్దోషి అని చెప్పింది.తన సోదరుడు రాజ్ కుష్వాహా హత్య జరిగిన రోజు ఎక్కడికీ వెళ్లలేదని.. కావాలంటే మీరు అతడి ఆఫీసుకు వెళ్లి అందరినీ విచారించుకోవచ్చని చెప్పింది. ఎలాంటి తప్పు చేయని తన సోదరుడిని విడుదల చేయాలని మాత్రమే తాను కోరుతున్నట్లు వ్యాఖ్యానించింది. రాజ్ కుశ్వాహాతో పాటు తనకు మరో సోదురుడు కూడా ఉన్నాడని.. ఈ ఇద్దరూ ఎప్పుడు ఎలాంటి తప్పులు చేయరనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొంది.ఇదిలా ఉండగా.. అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ దండోతియా మంగళవారం నాడు రాజా రఘువంశీ హత్య కేసులు సంబంధించిన పూర్తి విషయాలను మీడియాకు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అందులో సోనమ్ రఘువంశీ, ఆకాష్ రాజ్ పుత్, విశాల్ సింగ్ చౌహాన్, ఆనంద్, రాజ్ కుశ్వాహాలు ఉన్నట్లు వివరించారు. అయితే వీరందరినీ ఆదివారం రోజు కోర్టులో హాజరుపరిచి ఏడు రోజుల ట్రాన్సిట్ రిమాండులోకి పంపినట్లు తెలిపారు. అలాగే నాలుగో నిందితుడు అయిన ఆనంద్‌ను ఇండోర్‌కు తరలించి మంగళవారం రోజు కోర్టులో హాజరు పరచబోతున్నట్లు వెల్లడించారు.

## రాజా రఘువంశీ అంత్యక్రియల్లో రాజ్ కుశ్వాహా.. ప్రియురాలి తండ్రిని ఓదారుస్తూ..



**ఇండోర్-నవభూమి:** మేఘాలయలో హనీమూన్‌కు వెళ్లి హత్యకు గురైన రాజా రఘువంశీ కేసు గురించి అందరికీ తెలిసిందే. ముఖ్యంగా భార్యే.. సుపారీ ఇచ్చి మరీ భర్తను చంపినట్లు తెలిసిన తర్వాత నుంచి అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు సోనమ్ కిడ్నాప్‌కు గురైనట్లు నాటకం ఆడగా.. ఆమె ప్రియుడు కూడా అంతే పకడ్బందీగా ప్లాన్‌లో భాగం అయ్యాడు. రాజా రఘువంశీ అంత్యక్రియల్లో కూడా పాల్గొని వారికి విధేయుడిగా నటించాడు. అక్కడే ప్రియుడి తండ్రిని ఓదారుస్తూ కనిపించగా.. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.మధ్య ప్రదేశ్‌లోని ఇందౌర్‌కు చెందిన సోనమ్, రాజా రఘువంశీలకు జూన్ 11వ తేదీన వివాహం జరిగింది. అయితే 20వ తేదీన వీరిద్దరూ కలిసి మేఘాలయకు హనీమూన్ కోసం వెళ్లారు. 22వ తేదీన వీరి ఆచూకీ గల్లంతు కాగా.. 11 రోజుల తర్వాత రాజా రఘువంశీ మృతదేహం లభ్యం అయింది. అయితే రండ్రోజుల క్రితమే సోనమ్ పోలీసులకు చిక్కగా.. అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా ఆమే తన ప్రియుడు రాజ్ కుశ్వాహా కోసం భర్తను హత్య చేయించినట్లు తెలిసిందే. ముఖ్యంగా పెళ్లైన 5 రోజులకే పుట్టింటికి వెళ్లిన ఆమె ప్రియుడితో కలిసి రాజా రఘువంశీ హత్యకు ప్లాన్ చేసినట్లు పోలీసులు విచారణలో తెలిసింది. ప్రస్తుతం సుపారీ తీసుకుని మరీ రఘువంశీని హత్య చేసిన ముగ్గురు నిందితులో పాటు సోనమ్, ఆమె ప్రియుడు కూడా పోలీసుల కస్టడీలో ఉన్నారు.
ఈక్రమంలోనే ఈ కేసుకు సంబంధించిన విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఎవరికీ అనుమానం రాకూడదని భర్త మృతదేహం దొరికిన వారం రోజుల వరకు బయటకు రాకుండా సోనమ్ జాగ్రత్త పడగా.. ఆమె ప్రియుడి మరింత పకడ్బందీగా ప్లాన్‌లో భాగం అయినట్లు తెలుస్తోంది. తనపై కూడా ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు రాజ్ కుశ్వాహా.. రాజా రఘువంశీ అంత్యక్రియల్లో కూడా పాల్గొన్నాడు. అంతేకాకుండా ప్రియరాలి తండ్రిని ఓదారుస్తూ కనిపించాడు. రఘువంశీ కుటుంబానికి కూడా విధేయుడిగా ఉన్నట్లు నటించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను మృతుడి సోదరి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.అలాగే రఘువంశీ మృతదేహం దొరికిన తర్వాత దాన్ని ఇందౌర్‌కు తరలించేందుకు తాము నాలుగు వాహనాలను ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. అయితే అందులో ఒకరిని నిందితుడే నడిపినట్లు వెల్లడించారు. సోనమ్ అంతేకాకుండా అతడే దగ్గరుండి సోనమ్ తండ్రిని ఓదార్చారని పేర్కొన్నారు. అరెస్ట్ తర్వాతనే అతడి గురించి తమకు తెలిసిందని చెప్పుకొచ్చారు. ఈ హత్యలో తన ప్రమేయం ఉందని తెలియకుండా ఉండేందుకు చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించారు.

## పశ్చిమ కనుమల్లో ఆగని వర్షం..



**బెంగళూరు-నవభూమి:** పశ్చిమకనుమలలో వర్షాలు ఆగడం లేదు. మలప్రభ నదికి ఇన్‌ఫ్లో పెరిగింది. దీంతో బెళగావి జిల్లా ఖానపుర తాలూకా కడకుంబి వద్ద నీరు పొంగిప్రవహిస్తోంది. కుసుమళి గ్రామం వద్ద నదికి అడ్డంగా బ్రిడ్మ్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. భారీగా నీరు రావడంతో ఇబ్బందికరం ఏర్పడింది. కొంతమేర రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో బెళగావి నుంచి జాంబోటె-చోర్ల మార్గంగా గోవాకు వెళ్లే రహదారి స్తంభించినట్టయ్యింది.పాత బ్రిడ్జ్‌ను తొలగించి కొత్త బ్రిడ్జ్ నిర్మాణాలు చేపడుతున్నారు. నదిలో తాత్కాలికంగా మట్టిరోడ్డును నిర్మించి సంచారానికి అనుకూలం చేశారు. నీరు ఎక్కువగా రావడంతో మట్టిరోడ్డు కొట్టుకుపోయింది. బెళగావి నుంచి గోవాకు ఖానాపుర(%ఖష్ఠుఋఖుజూబతీ%), రామనగర మార్గంగా మళ్లించారు. మరోవైపు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయ్యేదాకా సమస్య కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది.
బెంగళూరులో...బెంగళూరు వ్యాప్తంగా సోమవారం సాయంత్రం ఓ మోస్తరుగా వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం వర్షంతో ఉద్యోగులు ఇబ్బందిపడ్డారు. పలుచోట్ల ప్రజలు తడిసిముద్దయ్యారు. విధానసౌధ, ఎంజీ రోడ్డు, ఆర్‌టీనగర్, బళ్ళారిరోడ్డు నగరంలోని దాదాపు అన్ని ప్రాంతాలో వర్షం కురిసింది.

## 11, 12 తేదీల్లో డ్రోన్లపై నిషేధం..



**చెన్నై-నవభూమి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్( బుధ, గురువారాల్లో సేలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సేలం జిల్లాలో ఆ రెండ్రోజులు డ్రోన్లపై నిషేధం విధించినట్లు కలెక్టర్ బృందాదేవి ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డెల్టా జిల్లాల్లోని వ్యవసాయ భూములకు ఈ నెల 12న సేలం సమీపంలోని మెట్టూరు డ్యాం నీటిని ముఖ్యమంత్రి స్టాలిన్ విడుదల చేయనున్నారు.అనంతరం సేలం ప్రభుత్వ మోహనకుమార మంగళం వైద్యకళాశాల ప్రాంగణంలో జరగనున్న కార్యక్రమంలో సీఎం పాల్గొని కొత్త పథకాలకు శంకుస్థాపన చేసి, పూర్తైన పథకాలను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రభుత్వం తరుపున సంక్షేమ సహాయాలు పంపిణీ చేస్తారు. సీఎం పర్యటన సందర్భంగా పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బృందాదేవి తెలిపారు.

## హెూదా మరచి మాపై దుమ్మెత్తిపోస్తారా

**చెన్నై-నవభూమి:** కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అసత్య ఆరోపణలు చేసి, ఆయా రాష్ట్రాల్లో మతచిచ్చు రగల్చడమే పనిగా పెట్టుకున్నారని, మదురై సభలో హెూదా కూడా మరచిపోయి తమపై విమర్శలు చేశారని డీఎంకే డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ఎ.రాజాధ్వజమెత్తారు. నగరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మదురై సభలో అమిత్‌షా ప్రసంగించిన తీరు రాష్ట్రంలో డీఎంకే ప్రభుత్వాన్ని బెదిరించే ధోరణిలో ఉందని, అసత్య ఆరోపణలు చేస్తే తమిళ ప్రజలు సులువుగా నమ్ముతారని అనుకున్నట్లుందన్నారు.శాసనసభ ఎన్నికల సందర్భంగా డీఎంకే విడుదల చేసిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నింటినీ నెరవేర్చడంతో పాటు చెప్పని హామీలను కూడా ముఖ్యమంత్రి స్టాలిన్( అమలు చేశారని వెల్లడించారు. డీఎంకే హామీల అమలుపై తనతో బహిరంగంగా చర్చించడానికి అమిత్‌షా సిద్ధమేనా అని ప్రశ్నించారు. కేంద్ర హెూంమంత్రి ఓ రాష్ట్రానికి వెళ్ళినప్పుడు ఆయనకున్న హెూదా, బాధ్యత మరచిపోయి అక్కడి ప్రభుత్వాలపై అసత్యపు ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. మదురై సభలో అమిత్‌షా ప్రసంగాన్ని గమనిస్తే ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ప్రజల మధ్య చిచ్చు రగిల్చే విధంగా ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనున్న సుహృద్భావవాతావరణానికి గండికొట్టే రీతిలో ఆయన ప్రసంగించారన్నారు. రాష్ట్రంలోని కీలకమైన పథకాలకు కేంద్ర నిధులు విడుదల చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో ఆ పథకాలను అమలు చేస్తోందని, వాస్తవం ఇలా ఉండగా కేంద్రం భారీగా నిధులు మం జూరు చేసినట్లు ప్రకటించడం హాస్యాస్పదం గా ఉందన్నారు.

అమిత్‌షా రాకతో డీఎంకే పాలకులంతా వణకిపోతున్నారని బీజేపీ నాయకులు చెప్పటం కూడా వింతగా, విడ్డూరంగా ఉందన్నారు. డీఎంకే అంటే భయంతోనే అమిత్‌షా రాష్ట్రానికి అదే పనిగా వచ్చివెళ్తున్నారని రాజా ఎద్దేవా చేశారు.

## 5 నిమిషాల్లో క్యాన్సర్ ఇంజెక్షన్



క్యాన్సర్ చికిత్సకు వాడే నివోలుమాబ్ ఔషధాన్ని 5 నిమిషాల్లో ఇంజెక్షన్ రూపంలో ఇచ్చే ఆవిష్కరణను ఇంగ్లాండ్ పరిశోధకులు కనుగొన్నారు. నివోలుమాబ్ ఔషధాన్ని ఐవీ డ్రిప్ ద్వారా ఇవ్వడానికి గంట సమయం పడుతుంది. అయితే దానిని ఇంజక్షన్ రూపంలో 5 నిమిషాల్లో ఇవ్వొచ్చని ఇంగ్లాండ్ నేషనల్ హెల్త్ సర్వీస్ పరిశోధకులు కనుగొన్నారు. దీనివల్ల సమయం ఆదా అవడంతో పాటు ప్రతికూల ప్రభావాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, చర్మం, మూత్రాశయం వంటి 15 రకాల క్యాన్సర్ల నివారణకు ఈ ఇంజెక్షన్ ఉపయోగపడుతుంది. క్యాన్సర్ కణాలను గుర్తించి, వాటిని ధ్వంసం చేసే విధంగా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించేలా నివోలుమాబ్ పని చేస్తుంది. ఇలా ఇంజెక్షన్ రూపంలో ఔషధాన్ని అందించడం ద్వారా, రోగికి సౌకర్యవంతమైన, సమర్థమైన చికిత్సను అందించే వీలు కలుగుతోంది. నివోలుమాబ్ ఇంజెక్షన్ షాట్ వినియోగానికి యూకే ఔషధ నియంత్రణ సంస్థ నుంచి అనుమతులు కూడా అందాయి.



# సీత మహిళకు భరోసా




మన చుట్టూ నైపుణ్యం ఉన్న మహిళలు అనేక మంది ఉంటారు. వారికి అవకాశాలు లభించటం కష్టమే! అలాంటి వారందరినీ ఒకే చోట చేర్చి.. అవకాశాలు కల్పిస్తే? స్వాతి నీలభట్లకు ఇలాంటి ఆలోచనే వచ్చింది. 'సీతా' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. నాలుగేళ్ల క్రితం ఆమె ప్రారంభించిన 'షీ జాబ్స్'కు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. 'సీతా' మొబైల్ యాప్ విడుదల నేపథ్యంలో స్వాతి తన అనుభవాలను 'నవ్య'తో పంచుకున్నారు.

సీతా యాప్ ఆలోచన ఎలా వచ్చిందనే విషయాన్ని వివరించే ముందు– షీ జాబ్స్ పోర్టల్ గురించి కూడా చెప్పాలి. ఈ పోర్టల్ కేవలం మహిళల కోసమే ఉద్దేశించినది. ఐటీలో పనిచేసే మహిళలు కొన్ని సందర్భాలలో ఉద్యోగానికి బ్రేక్ ఇస్తూ ఉంటారు. పిల్లలు పుట్టడం వల్ల కావచ్చు.. ఇంట్లో పెద్ద వాళ్లను చూసుకోవాల్సిన అవసరం వల్ల కావచ్చు.. ఇలా రకరకాల కారణాలు ఉంటాయి. ఒక సారి ఉద్యోగం మానేసిన తర్వాత వారికి మళ్లీ ఉద్యోగం దొరకాలంటే చాలా కష్టం. చాలా సార్లు జాబ్ కన్సల్టెంట్స్ దగ్గరే వీరి అప్లికేషన్లు ఆగిపోతాయి. ఎందుకంటే ఐటీ రంగంలో చాలా పోటీ తత్వం ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలు వస్తూ ఉంటాయి. ఉద్యోగంలో బ్రేక్ వస్తే వారికి ఈ టెక్నాలజీలు తెలుసా? లేదా అనే అనుమానం కంపెనీ వారికి వస్తూ ఉంటుంది. అందువల్ల జాబ్ బ్రేక్ ఉన్నవారికి ఉద్యోగాలు ఇవ్వటానికి వారు సిద్ధంగా ఉండరు. ఇలాంటి వారందరికీ సాయం చేయటం కోసం నేను కోవిడ్ సమయంలో ఈ పోర్టల్‌ను ప్రారంభించాను. ఈ పోర్టల్‌లో ఉద్యోగం కావాల్సిన వాళ్లు ఎవరైనా అప్లై చేసుకోవచ్చు. ఐటీ కంపెనీల వారు తమ వద్ద ఉన్న ఉద్యోగ అవకాశాలను పోర్టల్‌లో పోస్ట్ చేస్తూ ఉంటారు. ఇదే విధంగా పోర్టల్ తరుపున ఇండియా, అమెరికాలో ఉన్న కంపెనీలకు మేము కూడా అప్లికేషన్లు పంపుతూ ఉంటాం. అంతే కాకుండా మా పోర్టల్‌లో చేరిన వారికి కొత్త టెక్నాలజీలలో శిక్షణ ఇస్తూ ఉంటాం. ఉదాహరణకు ఒక అమ్మాయి ఇంజినీరింగ్ చదివిందనుకుందాం. చదువు పూర్తయిన వెంటనే ఆమెకు పెళ్లి అయిపోయిందనుకుందాం. పిల్లలు పుట్టడం.. వారు పెద్ద వాళ్లు అయ్యేదాకా ఆగటం దాకా ఒక ఐదేళ్లు గ్యాప్ వచ్చిందనుకుందాం. అప్పుడు ఆ అమ్మాయికి కొత్త కొత్త టెక్నాలజీలు తెలియవు. అలాంటి వాళ్లకు శిక్షణ అవసరం అవుతుంది. ఈ శిక్షణ వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇది కేవలం మహిళలను ఉద్దేశించిన పోర్టల్ కాబట్టి.. మహిళా ఉద్యోగుల సంఖ్య పెంచాలనుకొనే కంపెనీలు మా పోర్టల్‌లో ఉన్న అప్లికేషన్లను తీసుకుంటూ ఉంటాయి. ఇలా ఇప్పటి వరకు మా పోర్టల్‌కు సుమారు లక్ష అప్లికేషన్లు వచ్చాయి. వీరిలో చాలా మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయి. అయితే ఇది కేవలం ఐటీ.. ఐటీ ఆధారిత టెక్నాలజీలలో పనిచేసే వారికి ఉద్దేశించినది మాత్రమే. కానీ నాకు షీ జాబ్స్ పోర్టల్‌కు అనేక రకాల మెయిల్స్ వచ్చేవి. ఈ మెయిల్స్‌లో కొందరు తాము బాగా పెయింటింగ్ వేస్తామని.. తమకు మేకప్ గురించి తెలుసని.. తమకు ఏవైనా అవకాశాలు లభిస్తాయా అని అడిగేవారు. ఇలాంటి వారందరి కోసం ఒక ఒక ప్రత్యేకమైన యాప్‌ను తయారుచేస్తే బావుంటుందనే ఆలోచన వచ్చింది. ఈ యాప్‌లో మేకప్, డిజైనింగ్, ఫ్యాషన్, రైటింగ్– ఇలా రకరకాల రంగాల్లో నైపుణ్యం ఉన్న మహిళలు తమ అప్లికేషన్లను అప్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ రంగాల్లో ఉద్యోగాలు లేదా సేవలు అవసరం ఉన్నవారు ఈ యాప్‌కు వెళ్లి తమకు కావాల్సిన వారిని ఎంపిక చేసుకుంటారు. అంటే నైపుణ్యం ఉన్న మహిళలు అందరూ ఒకే చోట కంపెనీల వారికి లభ్యమవుతారు. ఇదే విధంగా మహిళలు ఉద్యోగాల కోసం వేర్వేరు చోట్ల వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. కేవలం ఉద్యోగాలు మాత్రమే కాదు. తాము అందించే సేవల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. ఈ యాప్‌కు కూడా మంచి ఆదరణ లభిస్తుందని ఆశిస్తున్నాను.

**ఈ ఆలోచన వెనక..**

నా జీవితంలో ఎదుర్కొన్న కొన్ని పరిస్థితుల వల్ల నేను 'షీ జాబ్స్'ను, 'సీతా యాప్'ను ప్రారంభించాను. నేను కూడా చాలా మంది అమ్మాయిలలాగే ఇంజినీరింగ్ చదివాను. ఉద్యోగంలో చేరా. ఆ తర్వాత పెళ్లి అయింది. ఒక పిల్లవాడు పుట్టాడు. రెండేళ్లు వచ్చేసరికి.. తనకు ఆటిజం ఉందని తేలింది. మా బాబుకు మంచి వైద్య సదుపాయాలు అందించటం కోసం మేము అమెరికా వెళ్లిపోయాం. ఆ సమయంలో నేను ఒక వైపు ఉద్యోగం చేసేదాన్ని. మరో వైపు బాబును చూసుకొనేదాన్ని. దీనితో నాపై విపరీతమైన ఒత్తిడి ఉండేది. ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాలి. సాధారణంగా కంపెనీల్లో ఉద్యోగులకు కొంత వరకు మాత్రమే వెసులుబాటు ఉంటుంది. అంతకు మించి వెసులుబాటు కోసం ప్రయత్నిస్తే ఇబ్బంది అవుతుంది. తోటి ఉద్యోగుల నుంచి కూడా వ్యతిరేకత ఎదురవుతుంది. ఇలాంటి అనేక కారణాల వల్ల నేను ఉద్యోగం మానేసి ఒక సొంత కంపెనీ ప్రారంభించాను. నాలాంటి తల్లులను మరి కొందరిని నా కంపెనీలో ఉద్యోగస్తులుగా తీసుకున్నాను. మేమందరం కలిసి పనిచేయటం వల్ల కంపెనీ పైకి వచ్చింది. కానీ నాలాంటి వారెందరో ఉన్నారు. వారందరికీ అవకాశాలు రాకపోవచ్చు. వారి కోసమే పోర్టల్‌ను.. యాప్‌ను ప్రారంభించాను.




# యువతుల్లో గుండెపోట్లు ఎందుకు



ఇటీవల ముంబయిలో 29 ఏళ్ల యువతి గుండెపోటుకు గురైంది. తక్షణం స్పందించిన వైద్యులు స్టెంట్‌తో ఆమె ప్రాణాలను కాపాడగలిగారు. కానీ సాధారణంగా పిల్లలను కనే వయసు యువతులకు ఈస్ట్రోజన్ హార్మోన్ వల్ల గుండెకు రక్షణ దక్కుతూ ఉంటుంది. కానీ ఈ యువతి విషయంలో ఆ రక్షణ లోపించడానికి వైద్యులు ఆసక్తికరమైన కారణాలను వివరించారు.

ఈస్ట్రోజన్ హార్మోన్ రక్తనాళాలను విప్పార్చి, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. కాబట్టే ఈ హార్మోన్ స్రావాలు సక్రమంగా స్రవించే యువతుల్లో గుండె సమస్యలు తక్కువ. కానీ నేడు యువతుల్లో పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ సమస్య సర్వసాధారణమైపోతోంది. ఈ హార్మోన్ అసమతౌల్యం వల్ల నెలసరి క్రమం తప్పడంతో పాటు ఒవేరియన్ సిస్టులు కూడా ఏర్పడతాయి. ఈ సమస్యను సరిదిద్దడం కోసం ఈస్ట్రోజన్ ప్రొజెస్టిన్ హార్మోన్లు కలిగి ఉండే గర్భనిరోధక మాత్రలను వైద్యులు సూచిస్తూ ఉంటారు. ఈ మాత్రలు ఇష్కిమిక్ స్ట్రోక్, గుండె పోటుకు దారితీస్తూ ఉంటాయి.

**ఆ మాత్రల వల్లే...**

ఏడాది పాటు ఈ మాత్రలను వాడుకునే ప్రతి 4,760 మంది మహిళలకు ఒక అదనపు స్ట్రోక్ ముప్పు ఉంటుందనీ, ప్రతి పది వేల మంది మహిళలకూ ఒక అదనపు గుండె పోటు ముప్పు ఉంటుందనీ అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి. ఈస్ట్రోజన్‌ను కలిగి ఉండే వెజైనల్ రింగ్స్, చర్మపు ప్యాచ్‌లతో ఈ ముప్పు మరింత ఎక్కువ. ఈ పరిస్థితి గురించి వివరిస్తూ.. "గర్భనిరోధక మాత్రలతో సంబంధం ఉన్న గుండెపోట్ల కంటే స్ట్రోక్స్ అత్యంత సాధారణమైపోయాయి. పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్‌తో బాధపడే 22 నుంచి 28 ఏళ్ల యువతులు స్ట్రోక్ గురవడాన్ని నేను చూశాను. అయితే అండాల విడుదలను నిలువరించడం ద్వారా అండాశయాల్లో సిస్టులు ఏర్పడే అవకాశాలను తగ్గించడం కోసం మహిళలు గర్భనిరోధక మాత్రలను వాడుకోవలసిన అవసరం ఉంటుంది" అంటూ గైనకాలజిస్ట్, డాక్టర్ కిరణ్ కోల్హో వివరిస్తున్నారు. "ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ సమస్యలు కూడా పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్‌తో ముడిపడి ఉంటాయి. ఫలితంగా రక్తంలో కొవ్వు మోతాదులు ఎక్కువగా ఉండి, గుండె జబ్బు ముప్పును పెంచే పిస్లిపిడీమియా సమస్య కూడా వీళ్లలో ఎక్కువగా ఉంటుంది. మరీ ముఖ్యంగా నగరాల్లోని మహిళల్లో అత్యధిక ఒత్తిడి మోతాదులు, బాల ఊబకాయ సమస్యలు కూడా అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ కారకాలు, పట్టణ భారతదేశంలోని ప్రతి ఐదుగురు కౌమార బాలికల్లో ఒకరికి, పిసిఒ అవకాశాలను మరింత పెంచుతున్నాయి" అని కూడా అంటున్నారామె.

**కుటుంబ చరిత్ర తెలుసుకుని...**

నానావతి హాస్పిటల్ హృద్రోగ వైద్యులు డాక్టర్ రాజీవ్ భగవత్... "యువతుల్లో గుండెపోట్లు, స్ట్రోక్స్ ముప్పు తగ్గాలంటే, గర్భనిరోధక మాత్రలను సూచించే సందర్భంలో వైద్యులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఈ మాత్రలు రక్తపు గడ్డలను పెంచే అవకాశాలున్నాయి కాబట్టి, వాటిని సూచించే ముందు మహిళ కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర గురించి క్షుణ్ణంగా తెలుసుకుని, ఆ తర్వాతే ఆ మాత్రలను సూచించాలి" అని అంటున్నారు.

ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ సమస్యలు కూడా పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్‌తో ముడిపడి ఉంటాయి. ఫలితంగా రక్తంలో కొవ్వు మోతాదులు ఎక్కువగా ఉండి, గుండె జబ్బు ముప్పును పెంచే పిస్లిపిడీమియా సమస్య కూడా వీళ్లలో ఎక్కువగా ఉంటుంది. మరీ ముఖ్యంగా నగరాల్లోని మహిళల్లో అత్యధిక ఒత్తిడి మోతాదులు, బాల ఊబకాయ సమస్యలు కూడా అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ కారకాలు, పట్టణ భారతదేశంలోని ప్రతి ఐదుగురు కౌమార బాలికల్లో ఒకరికి, పిసిఒ అవకాశాలను మరింత పెంచుతున్నాయి

# జాపత్రి ఉపయోగాలేంటో తెలుసా..!



జాపత్రి అని పిలిచే ఇది జాజికాయ విత్తనం. మిరిస్టికా ఫ్రాగ్రాన్స్ ఈ కాయం ఎర్రటి బయటి పొరను తీసి సుగంధ ద్రవ్యాలలో వాడతారు. చాలా రకాల వంటకాల్లో మసాలాగా వినియోగిస్తారు. దీనితో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.

**జీర్ణక్రియలో సహాయపడుతుంది..**

జాపత్రి జీర్ణ లక్షణాలున్నాయి. కొన్ని సార్లు అజీర్ణం, అపాన వాయువు వంటి జీర్ణ సమస్యలను తగ్గించేందుకు దీనిని ఉపయోగిస్తారు. అలాగే జీర్ణ క్రియను ఉత్తేజ పరచడంలో కూడా జాపత్రి సహకరిస్తుంది. ఇది కడుపు నొప్పి, అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది. జాపత్రి ప్రేగులలో మంటను తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలలో సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది..**

జపత్రిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాదు, ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ కాలం యవ్వనంగా ఉండే విధంగా సహకరిస్తాయి.

**ఇందులో యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు...**

కొన్ని సాంప్రదాయ పద్ధతుల్లో జాపత్రిలో యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలలో ముఖ్యంగా వాపు తగ్గించే లక్షణాలున్నాయి. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే జావిత్రి వంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల, శరీరానికి ఆరోగ్యంగా బలంగా ఉండటానికి అవసరమైన అదనపు రక్షణను ఇస్తాయి.

**రక్త ప్రసరణ మెరుగు...**

రక్త ప్రసరణను మెరుగుపరచడంలో జాపత్రి కూడా అద్భుతమైనది. ఈ మసాలాను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మ నిగారింపుకు ఇది చాలా ముఖ్యం. సరైన గుండె పనితీరుకు మంచి రక్త ప్రసరణకు కూడా చాలా ముఖ్యమైనది. బలమైన రక్త ప్రసరణను అందించడంలో ఆరోగ్యకరమైన గుండెకు జపత్రి సహాయం చేస్తుంది. జపత్రిలో రక్తనాళాలను విస్తరించేందుకు, రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి సహాయపడే సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**దంత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..**

జాపత్రి దంతాలకు మంచిది. ఇది చిగుళ్ళ నొప్పి, పంటి నొప్పులు,నోటి దుర్వాసనతో సహాయపడుతుంది. ఇది నోటి దుర్వాసనతో పోరాడుతుంది. అంతే కాదు జపత్రిలో బ్యాక్టీరియాను చంపి, నోటిలో మంటను తగ్గించే సమ్మేళనాలు ఉన్నాయి.

జలుబు, దగ్గుకు చికిత్స..రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో జావిత్రి ఎంతో శక్తివంతమైనది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు, వైరస్‌ల వల్ల వచ్చే ఇతర అనారోగ్యాల నుండి కాపాడుతుంది. శరీరం, సహజ రక్షణను బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి పని చేస్తుంది.



# మంచూరియా గ్రేవీ..

ఇంట్లో వెజ్ మంచూరియా చేయడం తెలుసు. అయితే దానికి సంబంధించిన గ్రేవీ తయారీ మాత్రం సరిగ్గా కుదరడంలేదు. ఇందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి?

మంచూరియా గ్రేవీ కోసం సన్నగా తరిగిన ఉల్లికాడలూ, అల్లం, వెల్లుల్లీ, పచ్చిమిర్చీ, సోయా సాస్, వెనిగర్, కూరగాయలు ఉడికించిన నీరూ, మిరియాల పొడీ, తగినంత ఉప్పు తీసుకోవాలి. ప్రత్యేకమైన రుచి కావాలనుకుంటే సాధారణ వెనిగర్‌కు బదులు బాల్సమిక్ వెనిగర్ వాడుకోవచ్చు. మొదట ఉల్లికాడలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిని నూనెలో వేయించుకోవాలి. తరవాత నీళ్లూ, సోయాసాస్, ఉప్పు, మిరియాల పొడీ వేసుకోవాలి. తరవాత చెంచా మొక్కజొన్న పిండిని కొద్దిగా నీళ్లలో కలిపి ఈ గ్రేవీలో వేయాలి. ఇది మనకు ఎంత చిక్కగా కావాలనుకునేదాన్ని బట్టి అంతసేపు ఉడికించుకోవాలి. గ్రేవీ రుచికరంగా రావాలంటే నీళ్లకు బదులు కూరగాయలు ఉడికించిన నీరు వాడుకోవచ్చు. ఇది చిక్కగా అయ్యాక ముందుగానే వేయించుకున్న మంచూరియా వేసి, రెండు నిమిషాల పాటు ఉడకనివ్వాలి. ఇప్పుడు చిటికెడు ఉప్పూ, పంచదారతోపాటు చెంచా వెనిగర్ వేసుకుంటే సరిపోతుంది. ఒకవేళ గ్రేవీ పలచబడినట్లు అనిపిస్తే ఇంకొంచెం మొక్కజొన్నపిండిని నీళ్లలో కలిపి అందులో వేస్తే చాలు.

అలాగే మంచూరియా ఉండల తయారీలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. సన్నగా తరిగిన కూరగాయ ముక్కలకు రెండు చెంచాల చొప్పున మైదా, మొక్కజొన్నపిండీ, ఉప్పూ, మిరియాల పొడి కలిపి 15 నిమిషాలపాటు పక్కన పెట్టుకోవాలి. కూరగాయల ముక్కల నుంచి వచ్చిన నీటితో చక్కగా ఉండలు చేసుకోవచ్చు. ఒకవేళ మైదా మొక్కజొన్నపిండి తక్కువైతే నీరు ఎక్కువగా వచ్చి ఉండ కట్టడానికి వీలుకాదు. అంతేకాదు ఉండలు నూనెలో వేయగానే విడిపోతాయి. అలాంటి సందేహం ఉన్నప్పుడు కోడిగుడ్డు తెల్లసొన రెండు చెంచాలు కలుపుకోవచ్చు. ఉండలను ఓ అర నిమిషం పెద్ద మంటపై ఉంచి.. తరవాత మంట తగ్గించి వేయించుకుని తీసుకుంటే చాలు.

# మెడ బిగుసుకుపోతోందా?

కొంతమంది వాత శరీరుల్లో మెడ బిగుసుకుపోయే సమస్య తరుచూ తలెత్తుతుంది. ఈ సమయంలో వాళ్లు మెడను కదపలేక బాధపడుతుంటారు. అయితే శరీరంలో ఏ వాతమూ లేకుండా కూడా కొందరికి మెడ భాగం ఒక్కటే బిగుసుకుపోతుంది. ఇలాంటి వారికి తక్షణ ఉపశమనం కోసం నీటిలో వావిలాకు వేసి ఉడికించి ఆ నీటిని మెడ మీద ధారగా పోస్తే ఎంతో మేలు కలుగుతుంది.

గృహ ఔషధంగా.... రేకుల్లాంటి రస కర్పూరాన్ని గంటసేపు తేనెలో నానబెట్టి, ఆ తర్వాత ఒక తులానికి, రెండు నిమ్మకాయలంత బెల్లం, అరచెంచా ఇంగువ కలిపి, నూరి, బటానీ గింజలంత మాత్రలు చేసుకుని రోజూ వేడినీటితో వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

లేపన తైలం: వాము పూవు, పుదీనా పువ్వు, ముద్ద కర్పూరం, రెండేసి తులాల చొప్పున ఒక సీసాలో వేసి ఉంచాలి. అరగంటలోగా అది ఘాటైన తైలంగా మారుతుంది. ఆ తైలంలో కొద్దిగా సారాయి చేర్చి, నొప్పితో బిగుసుకుపోయిన నరాలపైన ప్రతి రాత్రీ గట్టిగా మర్దన చేయాలి. ప్రతి రోజూ ఉద యం వేళ వావిలాకు నీటితో స్నానం కూడా చేయాలి.

అప్పటికీ తగ్గకపోతే...వావిలాకు రసం అరగ్లాసు, పెద్దమాను చెక్క కషాయం అరగ్లాసు, దిరిశన చెక్క కషాయం అరగ్లాసు, ములకవేర్ల కషాయం అరగ్లాసు, వేపచెక్కరసం అరగ్లాసు నెమలి చెక్క రసం అరగ్లాసు, వీటికి తేనె చేర్చి అందులో 5 పిడికిళ్ల త్రికటు చూర్ణం, పిడికెడు ఎల్లిపాయల గుజ్జు వేసి కలయబెట్టి బాగా మర్ధించి గట్టిపడితే మరింత తేనె చేర్చి ఒక సీసాలో భద్రపరుచుకోవాలి. ఆముదంలో అనిపించే ఈ కల్కాన్ని వేడి నీటిలో మూడు చెంచాలు కలిపేసుకుని ఉదయం, సాయంత్రం అరగ్లాసు చొప్పున 60 రోజులు వాడాలి. దీనితో ఎంతటి తీవ్రమైన మెడనొప్పి అయినా తగ్గిపోతుంది.

# బుజ్జాయికి బొజ్జనిండుగా!

పసిపిల్లలకు ఏం పెట్టవచ్చు.. ఏం పెట్టకూడదు అనే విషయంలో బోలెడు సందేహాలు. పెట్టే ఆహారం సరైంది కాకపోతే చిన్నారి ఆరోగ్యానికే ఇబ్బంది. అందుకే వారికి ఏడాది నిండేవరకు ఎప్పుడు ఎలాంటి ఆహారం అందివ్వాలో తెలుసుకోవడం మంచిది. లిపసిపిల్లలకు తల్లిపాలు ఎంత అవసరం. అవి అందనప్పుడు ప్రత్యామ్నాయం ఏంటి? పసిపిల్లలు తల్లిపాలు ఎంత తాగితే అంత తాగించడం మంచిది. ఒకవేళ తల్లిపాలు అందకపోతే వారికి పాల పొడులు ఉత్తమం. గేదె, ఆవు పాలలో ప్రొటీన్, ఫ్యాట్.. ఎక్కువగా ఉంటాయి. నిజానికి వీరికి ప్రొటీన్ మరీ అంత అవసరం ఉండదు. పైగా కొందరు శిశువులకి ప్రొటీన్ అలర్జీ ఉండొచ్చు. జీర్ణవ్యవస్థ సమస్యలు రావచ్చు. అందుకే ఏడాది నిండాకే గేదె, ఆవు పాలు పట్టాలి.


**ఎన్నో నెల నుంచి ఇతర ఆహార పదార్థాలను పెట్టొచ్చు?**

ఆరు నెలల తరవాత ఘన పదార్థాలను ఇవ్వడం మొదలుపెట్టాలి. బియ్యం జావ మొదట అలవాటు చేయాలి. అది తేలిగ్గా అరుగుతుంది. దాన్ని ఎలా తయారు చేయాలంటే... ముందుగా బియ్యాన్ని ఓ ఆరు గంటలు నానబెట్టి... తరువాత నీడలో ఆరబెట్టి పొడి చేయాలి. బియ్యం నానడం వల్ల త్వరగా అరుగుతుంది. ఈ పొడిలో నీళ్లు కలిపి జావలా కాయాలి. ఇది ఎంత పల్చగా ఉంటే అంత మంచిది. ఉగ్గు అనేది ఎనిమిది నెలల తరువాత పెట్టాలి. దీనికోసం మూడు కప్పుల బియ్యానికి కప్పు పప్పు తీసుకోవాలి. వీటిని రాత్రంతా నానబెట్టి ఆతరువాత ఆరబెట్టి పొడి చేసుకోవాలి. దీన్ని ఉడికించి పెట్టొచ్చు. దీంతోపాటు పసిపిల్లలకు రాగులు చాలా మంచివి. వీటిని మొలకలు కట్టించి... కాస్త వేయించి పొడి చేసి జల్లించాలి. దీన్ని జావలా చేసి అందివ్వాలి. ఇలా ఇవ్వడం వల్ల ఆకలి పెంచే ఏఆర్ఎస్ అనే ఎంజైము జీర్ణాశయంలో విడుదలవుతుంది. అలానే చిన్నారులకు ఏ చిరుధాన్యాలు పెట్టినా ఇలానే మొలకలు కట్టించి ఇవ్వాలి. అన్నీ ఒకేసారి కాకుండా ఒకదాని తరువాత మరొకటి పెంచుకుంటే మంచిది. అలానే ఎనిమిదో నెల నుంచీ పొట్టుతీసి సన్నగా తురిమిన బంగాళాదుంప, క్యారెట్ వంటివీ ఈ జావలో కలపొచ్చు. బాగా పండిన అరటి, సపోట, బొప్పాయి మంచివి. ఏడో నెల నుంచి ఈ పండ్లు అలవాటు చేయొచ్చు. తొమ్మిదో నెల రాగానే ఉడికించిన గుడ్డులోని పసుపు సొన పెట్టాలి. తొలిసారి రెండు చెంచాలు తినిపించాలి. వారికి పడుతుందో లేదో ఓ రెండుమూడు రోజులు గమనించాలి. పన్నెండు నెలలు నిండాక పూర్తిగా గుడ్డును పెట్టొచ్చు. అలానే చేపలు కూడా ఏడాది నిండాకే అలవాటు చేయాలి.

డీహైడ్రేషన్ రాకుండా నీళ్లు తాగించమంటారు ఎప్పట్నుంచీ అలవాటు చేయాలి? ..తల్లిపాలు తాగే పిల్లలకు ఆరు నెలల వరకూ నీళ్లేమీ తాగించాల్సిన అవసరం లేదు. పోత పాల పిల్లలకు కాచి చల్లార్చిన నీళ్లు మధ్య మధ్యలో ఇస్తూనే ఉండాలి. ఏడో నెల నుంచైతే ఏ చిన్నారులకైనా పప్పులు, కూరగాయలు ఉడికించిన నీళ్లు తాగించడం అలవాటు చేయాలి. వాటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.

వీటిని అంత త్వరగా ఇష్టపడరు కానీ.. తప్పనిసరిగా తాగించాలి.

# ఐరన్ లోపం ఇలా దూరం!




పిల్లల మెదడు పిండ దశలో 90% మిగతా 10% పుట్టిన తర్వాత రెండేళ్లలోపు పరిపూరంగా ఎదుగుతుంది. ఇందుకోసం గర్భిణీగా ఉన్నప్పుడే కాదు పుట్టిన రెండేళ్ల వరకూ పిల్లలకు ఆహారం ద్వారా ఐరన్ తగినంత అందిస్తూ ఉండాలి. లేదంటే బుద్ధిమాంద్యం తలెత్తవచ్చు. మన దేశంలో పిల్లల ఆహార అలవాట్ల మీద చేపట్టిన పరిశోధనలో మూడేళ్లలోపు పిల్లలు తమకు అందాల్సిన పూర్తి ఐరన్‌లో పావువంతు పరిమాణాన్నే పొందుతున్నట్టు తేలింది. శరీర జీవక్రియలకు సరిపడా ఐరన్‌ను పదార్థాల నుంచి శరీరం శోషించుకోలేకపోయినప్పుడు ఐరన్ లోపం తలెత్తుతుంది. ఈ స్థితి ఆరు నెలల పసిపిల్లలు మొదలుకుని మూడేళ్ల చిన్నారుల వరకూ కనిపిస్తోంది. పిల్లల మెదడు పరిపూర?ంగా ఎదిగి, ఐక్యు లెవెల్స్ పెరగాలంటే తగినంత ఐరన్ అందించాలి. ఇందుకోసం పిల్లలకు విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉన్న పదార్థాలను, ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. వీటి ద్వారా 27% ఐరన్ లోపాన్ని అరికట్టవచ్చని చెబుతున్నారు. ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలను ఆహారంలో చేర్చడం తప్పనిసరని వారు సూచిస్తున్నారు.



## వరుస లాభాలకు బ్రేక్.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఇటీవల వరుస సెషన్లలో లాభాల్లో ముగిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు అస్థిరతకు గురయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,643.73 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక మార్కెట్లు ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 82,680.79 పాయింట్ల గరిష్టాన్ని తాకగా.. అత్యల్పంగా 82,240.40 పాయింట్ల కనిష్టానికి తగ్గింది. చివరకు 53.49 పాయింట్లు పతనమై.. 82,391.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 1.05 పాయింట్లు పెరిగి 25,104.25 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,160 షేర్లు పెరిగాయి. మరో 1,723 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ లాభపడగా.. ట్రెంట్, ఆసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. రియాల్టీ ఇండెక్స్ ఒకశాతం పతనం కాగా.. ఐటీ ఇండెక్స్ 1.7 శాతం పెరిగింది. మీడియా ఇండెక్స్ ఒకశాతం వృద్ధిని నమోదు చేసింది. పవర్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. బీఎస్ఈ స్మాల్‌క్యాప్


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్
బుధవారం
11 | జూన్ | 2025


## ఆర్ఆర్ఎల్ఆర్, ఎంసీఎల్ఆర్‌లకు బ్యాంకర్ల కోత..

### దిగొస్తున్న లోన్ టెన్యూర్, ఈఎంఐల భారం



**న్యూఢిల్లీ-నవభూమి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవలి ద్రవ్యసమీక్షలో రెపోరేటును అర శాతం కోత పెట్టిన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. గత వారం జరిగిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోను ఆర్బీఐ 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్‌లు రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆధారిత రుణాలపై, మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్) ఆధారిత లోన్లపై వసూలు చేస్తున్న వడ్డీరేట్లకు 10 నుంచి 50 బేసిస్ పాయింట్లదాకా కత్తెర వేశాయి.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) తమ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. తగ్గిన వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే వర్తిస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ తెలిపింది. ఆర్ఆర్ఎల్ఆర్ అనుసంధానంగా ఈ బ్యాంక్‌లో లోన్లు తీసుకున్న రుణగ్రహీతలందరికీ ప్రయోజనం చేకూరుతుంది. కాగా, ప్రస్తుతం బీవోబీ ఆర్ఆర్ఎల్ఆర్ 8.15 శాతంతో మొదలవుతున్నది.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్**

ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ ఎంసీఎల్ఆర్ అన్ని కాలపరిమితులపై 10 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఈ నెల 7 నుంచే తగ్గిన వడ్డీరేటు అమల్లోకి వచ్చింది. దీంతో ఎంసీఎల్ఆర్ ఆధారంగా రుణాలు తీసుకున్న రుణగ్రహీతలకు ఈ నిర్ణయం లాభిస్తుంది. కాగా, ప్రస్తుతం ఓవర్‌నైట్, నెల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉన్నాయి. 3 నెలలది 8.95 శాతానికి, 6 నెలలు, ఏడాది టెన్యూర్ 9.05 శాతంగా ఉన్నాయి. రెండేండ్లు, మూడేండ్లు టెన్యూర్స్‌పై వడ్డీరేటు 9.10 శాతంగా ఉన్నది. ఇదిలావుంటే ఆర్ఆర్ఎల్ఆర్‌నూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 50 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయి. దీని ఆధారంగా రుణాలు తీసుకున్నవారికి వచ్చే నెల నుంచి ఈ లాభం అందనున్నట్టు తెలుస్తున్నది.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఆర్ఆర్ఎల్ఆర్ 50 బేసిస్ పాయింట్లదాకా తగ్గింది. సోమవారం నుంచే ఇది అమల్లోకి వచ్చింది. దీంతో గృహ రుణాలపై వడ్డీరేటు 7.45 శాతం నుంచి మొదలవుతుండగా, వాహన రుణాలపై 7.80 శాతం నుంచి ప్రారంభమవుతున్నది.

యూకో బ్యాంక్

అన్ని రకాల టెన్యూర్స్‌పై యూకో బ్యాంక్ ఎంసీఎల్ఆర్ తగ్గింది. తగ్గిన వడ్డీరేట్లు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. నెల ఎంసీఎల్ఆర్ 8.35 శాతానికి, ఓవర్‌నైట్ 8.15 శాతానికి, 3 నెలలు 8.50 శాతానికి, 6 నెలలు 8.8 శాతానికి, ఏడాది ఎంసీఎల్ఆర్ 9 శాతానికి దిగొస్తున్నాయి. అయితే సోమవారం నుంచే ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు బ్యాంక్ వెల్లడించింది. ప్రస్తుతం ఇది 8.30 శాతంగా ఉన్నది.

**బ్యాంక్ ఆఫ్ ఇండియా**

బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ) ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుతం ఈ వడ్డీరేటు 8.35 శాతంతో మొదలవుతున్నది. తగ్గించిన వడ్డీరేటు ఈ నెల 6 నుంచే అమల్లోకి వచ్చిందని ఈ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ తెలిపింది.

**కరూర్ వైశ్యా బ్యాంక్**

6 నెలల ఎంసీఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు, ఏడాది ఎంసీఎల్ఆర్‌ను 20 బేసిస్ పాయింట్లు కోతపెట్టి 9.80 శాతానికి తీసుకొచ్చింది ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ కరూర్ వైశ్యా బ్యాంక్. కొత్త వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే అమల్లోకి వచ్చాయి.

**ఆర్ఆర్ఎల్ఆర్ అంటే?**

రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆర్బీఐ రెపోరేటు ఆధారంగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ రెపోరేటును తగ్గిస్తే ఇది తగ్గుతుంది. పెంచితే పెరుగుతుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్ల (ఈబీఎల్ఆర్)లో ఆర్ఆర్ఎల్ఆర్ కూడా ఒకటి.

**ఎంసీఎల్ఆర్ అంటే?**

మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను ఆర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి బ్యాంకులే నిర్ణయిస్తాయి. దీన్ని ఇంటర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఐబీఎల్ఆర్)గా కూడా పరిగణిస్తారు. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి, అందుబాటులో ఉన్న నిధులు, వాటికయ్యే ఖర్చులపై ఈ వడ్డీరేటు ఆధారపడి ఉంటుంది.

## ఐపీవోకి లలితా జ్యువెల్లరీ



**న్యూఢిల్లీ, జూన్ 9:** ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ లలితా జ్యువెల్లరీ..స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. ఈ వాటాల విక్రయం ద్వారా గరిష్ఠంగా రూ.1,700 కోట్ల నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా షేర్లను జారీ చేయడం ద్వారా రూ.1,200 కోట్లు, కంపెనీ సీఎండీ కిరణ్ కుమార్ జైన్‌కు చెందిన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా మరో రూ.500 కోట్లను సేకరించాలని నిర్ణయించింది. ఈ విషయం సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్‌పెక్టస్(డీఆర్‌హెచ్‌పీ)లో వెల్లడించింది.అర్హత కలిగిన ఉద్యోగులకు రాయితీతో కూడిన షేర్లను కేటాయించనున్నది సంస్థ. ఈ వాటాల విక్రయంతో వచ్చిన నిధుల్లో రూ.1,014.50 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి, కార్పొరేట్ అవసరాల నిమిత్తం వినియోగించనున్నట్టు ప్రకటించింది. 1985లో చెన్నైలో తన తొలి స్టోర్‌ను ప్రారంభించిన సంస్థ..ప్రస్తుతం తన స్టోర్ల సంఖ్యను 56కి పెంచుకున్నది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 22, తమిళనాడులో 20, కేరళలో ఏడు, తెలంగాణలో ఆరు, పుదుచ్చేరిలో ఒక్క స్టోర్‌ను నిర్వహిస్తున్నది. డిసెంబర్, 2024తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికిగా సంస్థ రూ.12,594.67 కోట్ల ఆదాయంపై రూ.262.33 కోట్ల నికర లాభాన్ని గడించింది.

## టాటా టీ చక్ర గోల్డ్ జెమిని టీ నాణ్యత గురించి అవగాహన కార్యక్రమం




**న్యూఢిల్లీ-నవభూమి:** తెలంగాణలో ఎక్కువమంది అభిమానించే టీ బ్రాండ్ అయిన టాటా టీ చక్ర గోల్డ్ జెమిని, టీ నాణ్యత యొక్క ప్రాముఖ్యత కల్తీ లేదా రంగులు, టీ ఆకు వాసనలు వచ్చే రసాయనాలు కలిపి విడిగా విక్రయించే టీ వల్ల కలిగే సంభావ్య ప్రమాదాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడానికి ఒక కార్యక్రమంను ప్రారంభించనుంది. లిదేశవ్యాప్తంగా అనేక మార్కెట్లలో రసాయనిక రంగులు కలిపిన టీలు అందించటం సర్వసాధారణంగా మారింది. "టీ (తుది ఉత్పత్తి/తయారు చేసిన టీ) అప్పుడప్పుడు అనుమతించబడని అదనపు రంగు పదార్థాలను కలిగి ఉంటుంది, దీనిని కల్తీ టీ అని పిలుస్తారు. ఉత్పత్తికి అనువైన రంగు లేదా మెరుపును ఇవ్వడానికి నాసిరకం టీ ఆకులకు బిస్మార్క్ బ్రౌన్, పొటాషియం బ్లూ, పసుపు, ఇండిగో, ప్లంబాగో మొదలైన రంగులు కలుపుతారని అప్పుడప్పుడు నివేదికలు సూచిస్తున్నాయి." టాటా టీ చక్ర గోల్డ్ జెమిని ఇప్పుడు ఈ అంశాల పట్ల అవగాహన పెంచడం మరియు అటువంటి పద్ధతుల యొక్క దుష్ప్రభావాలను వినియోగదారులు అర్థం చేసుకునేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, విశ్వసనీయ బ్రాండ్ నుండి సురక్షితమైన, అధిక-నాణ్యత గల ప్యాకేజ్డ్ టీ వైపు వినియోగదారులు మళ్లడాన్ని ప్రోత్సహిస్తుంది.కృత్రిమ రంగులు కలిపిన టీ ఆకు ఉపయోగించి చేసిన టీ కారణంగా కలిగే సంభావ్య ఆరోగ్య ప్రమాదాల గురించి మరియు కల్తీ , కల్తీ లేని టీ మధ్య తేడాను ఎలా గుర్తించాలో తెలంగాణ వినియోగదారులలో అవగాహన కల్పించడానికి టాటా టీ చక్ర గోల్డ్ జెమిని ప్రయత్నిస్తోంది. ఆ ప్రయత్నాలలో భాగంగా, దాని చల్లని నీటి పరీక్షతో కూడిన ఇంటింటికీ అవగాహన ప్రచారం ద్వారా ఈ బ్రాండ్ ఈ ప్రాంతంలోని 30,000 కంటే ఎక్కువ గృహాలను చేరుకుంది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ - ప్యాకేజ్డ్ బేవరేజెస్ (ఇండియా %౨% దక్షిణాసియా) అధ్యక్షుడు పునీత్ దాస్ మాట్లాడుతూ, టాటా టీ చక్ర గోల్డ్ జెమిని వద్ద , మా నిబద్ధత గొప్ప నాణ్యత గల కప్పు టీని అందించడం కంటే ఎక్కువగా ఉంటుందిబీ ఇది మా వినియోగదారుల భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడం వరకు విస్తరించింది. కల్తీ టీ వల్ల కలిగే ప్రమాదాల గురించి తెలంగాణ ప్రజలకు అవగాహన కల్పించడం, వారికి సమాచారం అందించడం, తగిన సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకోవడంలో వారికి సహాయపడటం మా అవగాహన కార్యక్రమ లక్ష్యం. విశ్వసనీయమైన, అధిక-నాణ్యత గల ప్యాకేజ్డ్ టీని ఎంచుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ మా మిషన్‌లో చేరాలని మేము ప్రోత్సహిస్తున్నాము..." అని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ పోషకాహార నిపుణులు డాక్టర్ అడ్డా కిరణ్మయి మాట్లాడుతూ , "ఈ ప్రాంతంలోని తెలుగు కుటుంబాలు ఎంతో ఇష్టపడే పానీయంగా టీ నిలుస్తుంది. ప్రతి రోజూ పలుమార్లు వారు ఈ టీ ని ఆస్వాదిస్తుంటారు. కల్తీ టీ తాగడం వల్ల , ప్రధానంగా ఈ టీలలో ఉండే వివిధ హానికరమైన పదార్థాల వల్ల అనేక ఆరోగ్య ప్రమాదాలు తలెత్తుతాయి. కొన్ని సంభావ్య ఆరోగ్య ప్రభావాలలో అతిసారం, వికారం, గ్యాస్ట్రిక్ చికాకు, తలనొప్పి మరియు తలతిరగడం వంటివి ఉన్నాయి. తగిన సమాచారం తెలుసుకోవటం మరియు జాగ్రత్తగా ఉండటం ద్వారా, వినియోగదారులు కల్తీ టీ తీసుకోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాల నుండి తమను తాము రక్షించుకోవచ్చు, స్వచ్ఛమైన, అధిక-నాణ్యత గల ప్యాకేజ్డ్ టీ ప్రయోజనాలను ఆస్వాదించడం కొనసాగించవచ్చు" అని అన్నారు.

టాటా టీ చక్ర గోల్డ్ జెమిని విశ్వసనీయ టాటా టీ కుటుంబంలో భాగం, అస్సాంలోని బ్రహ్మపుత్ర నది యొక్క పచ్చని లోయల నుండి ఎంపిక చేసిన అత్యుత్తమ టీ ఆకు ల నుండి తయారు చేయబడిన ప్రీమియం మిశ్రమానికి ఇది ప్రసిద్ధి .

## కొత్త ఫీచర్ ఫోన్ యూజర్లకు ఫోన్‌పే శుభవార్త




**న్యూఢిల్లీ-నవభూమి:** కొత్త ఫీచర్ ఫోన్‌లలో యూపీఐ-ఆధారిత పేమెంట్లను ఎనేబుల్ చేయనున్నట్లు ఫోన్‌పే లిమిటెడ్ ("ఫోన్‌పే") ఈరోజు ప్రకటించింది, దీని కోసం కన్వర్జేషనల్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్ గప్‌షుప్ వారి సొంత టెక్నాలజీ అయిన జీఎస్‌పే టెక్నాలజీ స్టాక్ ఐపీని కొనుగోలు చేశామని తెలిపింది.జీఎస్‌పే అనేది ఫీచర్ ఫోన్‌లలో యూపీఐపేమెంట్ల కోసం రూపొందించిన మొబైల్ అప్లికేషన్, ఇది NPCI వారి యూపీఐ పేమెంట్ సొల్యూషన్‌కు అదనంగా రూపొందింది. ఇటీవల ఈ జీఎస్‌పే ఐపీని కొనుగోలు చేసిన ఫోన్‌పే, ఇప్పుడు దీన్ని కస్టమైజ్ చేసి, విస్తరించాలనే ఆలోచనలో ఉంది. రానున్న కొన్ని త్రైమాసికాలలో భారతదేశంలో విడుదల కానున్న కొత్త ఫీచర్ ఫోన్లలో తమ సొంత ఫీచర్-ఫోన్ ఆధారిత యూపీఐ పేమెంట్ మొబైల్ యాప్‌ను తీసుకురావాలని యోచిస్తోంది.

PhonePe అన్ని ప్రాథమిక యూపీఐ ఫీచర్లను, అంటే P2P బదిలీలు, ఆఫ్‌లైన్ యూపీఐ పేమెంట్లు, ఇంకా ఏదైనా ఇతర యూపీఐ కస్టమర్ నుండి వారి మొబైల్ నంబర్లకు లేదా సొంత-QRలకు సజావుగా డబ్బును పొందడం వంటి ఫీచర్లను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఫీచర్ ఫోన్, అలానే స్మార్ట్‌ఫోన్ యూజర్లు పరస్పరం ఒకరికొకరు పూర్తి స్థాయిలో పేమెంట్ చేసే సామర్థ్యాన్ని పొందడం, అలానే ఇప్పటికీ ఫీచర్ ఫోన్లను ఉపయోగిస్తున్న కోట్లాది మంది భారతీయులను భారతీయ డిజిటల్ పేమెంట్ల ఎకోసిస్టమ్‌లోకి తీసుకురావడం దీని లక్ష్యం.

ఈ టెక్నాలజీ కొనుగోలు గురించి ఫోన్‌పే సహ వ్యవస్థాపకుడు, యూపీఐ సమీర్ నిగమ్ మాట్లాడుతూ, 'GS పే టెక్నాలజీ స్టాక్‌ను కొనుగోలు చేయడం, అలానే భారతదేశంలో అధిక సంఖ్యలో ఉన్న ఫీచర్ ఫోన్ యూజర్లకు యూపీఐ పేమెంట్లను అందుబాటులోకి తీసుకురావడానికి దీన్ని ఉపయోగించడం చాలా ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ఫీచర్ ఫోన్ యూజర్లు ఇప్పటి వరకు డిజిటల్ ఆర్థిక పరిశ్రమ, ఇంకా విస్తృత స్టార్టప్ ఎకోసిస్టమ్ అందిస్తున్న సర్వీస్‌లను పూర్తి స్థాయిలో పొందలేకపోయారు. ఇకపై ఈ కోట్లాది మంది ఫీచర్ ఫోన్ కస్టమర్లను భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ పేమెంట్ల మార్కెట్‌లో భాగం చేస్తామని మేము ఆశిస్తున్నాము" అని తెలిపారు.పారిశ్రామిక గణాంకాల ప్రకారం, 2024లో భారతదేశంలో దాదాపు 24 కోట్ల మంది ఫీచర్ ఫోన్ యూజర్లు ఉన్నారు, అంతేగాక రానున్న ఐదు సంవత్సరాలలో మరో ది15 కోట్ల ఫీచర్ ఫోన్ షిప్‌మెంట్లు జరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకూ డిజిటల్ పేమెంట్ల ఎకోసిస్టమ్‌కు దూరంగా ఉన్న యూజర్లను, దానిలో భాగస్వాములను చేయడానికి ఉన్న ఒక ముఖ్యమైన అవకాశాన్ని ఇది సూచిస్తోంది, దీని వల్ల వారు కూడా ఆర్థిక సర్వీస్‌లను పొందే వారిలో చేరుతారు.

ఫోన్‌పే గ్రూప్ గురించి

ఫోన్‌పే లిమిటెడ్(గతంలో ఫోన్‌పే ప్రైవేట్ లిమిటెడ్ అని పిలువబడేది) భారతదేశంలోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలలో ఒకటి. భారతదేశంలో ప్రధాన కార్యాలయం, దాని ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తి, ఫోన్‌పే డిజిటల్ పేమెంట్ల యాప్, ఆగస్ట్ 2016లో ప్రారంభించబడింది. 2025 ఏప్రిల్ నాటికి, ఫోన్‌పేలో 60 కోట్ల (600 మిలియన్) మందికి పైగా నమోదిత వినియోగదారులు ఉన్నారు, డిజిటల్ పేమెంట్ల అంగీకార నెట్‌వర్క్ 4 కోట్ల (40o మిలియన్) మందికి పైగా వ్యాపారులలో విస్తరించి ఉంది. ఫోన్‌పే రూ 150 లక్షల కోట్ల కంటే ఎక్కువ వార్షిక మొత్తం పేమెంట్ విలువ తో రోజువారీ 33 కోట్ల (330o మిలియన్) లావాదేవీలను ప్రాసెస్ చేస్తుంది.

ఫోన్ పే యొక్క వ్యాపారాల పోర్ట్‌ఫోలియోలో భారతదేశంలో ఆర్థిక ఉత్పత్తుల పంపిణీ (ఇన్సూరెన్స్, రుణాలు, సంపద) అలాగే కొత్త వినియోగదారు సాంకేతిక వ్యాపారాలు (పిన్‌కోడ్ - హైపర్ లోకల్ ఇ-కామర్స్, ఇండస్ యాప్ స్టోర్ - ఆండ్రాయిడ్ ఎకోసిస్టమ్ కోసం లోకలైజ్డ్ యాప్ స్టోర్) ఉన్నాయి, ఇవి డబ్బు ప్రవాహం, సేవల యాక్సెస్ అన్లాక్ చేయడం ద్వారా ప్రతి భారతీయుడికి వారి పురోగతిని వేగవంతం చేయడానికి సమాన అవకాశాన్ని అందించాలనే కంపెనీ దార్శనికతకు అనుగుణంగా ఉన్నాయి.

## పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. తగ్గిన ధరలు



**హైదరాబాద్-నవభూమి:**నెల రోజుల క్రితం వరకు కొనుగోలుదారులకు చుక్కలు చూపించిన బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. వరుసగా తగ్గుతూ వస్తున్నాయి. ఏప్రిల్ నెలలో లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ఇప్పుడు భారీగా తగ్గింది. 97 వేల దగ్గర ట్రేడ్ అవుతోంది. బంగారం కొనాలనుకునే వారికి ఇదే మంచి సమయం. భవిష్యత్తులో మళ్లీ బంగారం ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇక, హైదరాబాద్ నగరంలో


**బంగారం, వెండి ధరల విషయానికి వస్తే..**

హైదరాబాద్‌లో బంగారం ధరలు ఇలా..హైదరాబాద్ మహా నగరంలో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 97,690 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 89,550 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 73,270 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 97,680 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ధర 89,540 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 73,260 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

**వెండి ధరలు ఇలా ..**

గత నెలలో బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి బంగారం తగ్గతూ ఉంటే.. వెండి ధరలు అనుకోని షాక్ ఇస్తున్నాయి. పెరుగుతూ పోతున్నాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 10,800 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,08,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 10,810 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,08,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## మిడ్‌వెస్ట్ నుంచి రేర్ ఎర్త్ మాగ్నెట్స్ చైనా కుయుక్తులకు చెక్ !



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆటోమొబైల్స్, విండ్ టర్బైన్స్, సెమీకండక్టర్లలో విరివిగా ఉపయోగించే అరుదైన లోహాల మాగ్నెట్స్ ఉత్పత్తికి హైదరాబాద్‌కు చెందిన మిడ్‌వెస్ట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ (ఎంఏఎం) సిద్ధమవుతోంది. హైదరాబాద్ సమీపంలో ఏటా 500 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పా టు చేయనున్న ఈ ప్లాంటులో డిసెంబరు నాటికల్లా ఉత్పత్తి ప్రారంభం కానుందని బిజినెస్ స్టాండర్డ్ కథనం వెల్లడించింది. అంతేకాకుండా వచ్చే మూడేళ్లలో రూ.1,000 కోట్లతో ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 5,000 టన్నులకు విస్తరించాలని కంపెనీ యోచిస్తోందని తెలిపింది. ఈ మాగ్నెట్ల ఉత్పత్తికి కీలక ముడి పదార్థమైన మొనాజైట్‌ను శ్రీలంకలోని ఎంఏఎం సొంత గనుల నుంచి దిగుమతి చేసుకుంటుంది. బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ఉత్పత్తిలో పేరొందిన మిడ్‌వెస్ట్ లిమిటెడ్‌కు ఎంఏఎం అనుబంధ సంస్థ.తీవ్ర కొరత:ఈ రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తిలో ప్రస్తుతం చైనాదే హవా. ప్రపంచం ఉత్పత్తిలో చైనా వాటా 80 శాతానికిపైగా ఉంది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చైనా వీటి ఎగుమతులను నిషేధించింది. మన దేశానికి చేసే ఎగుమతులపైనా అనేక ఆంక్షలు వి?ధించి వీటి సరఫరాను కట్టడి చేస్తోంది. ఈ దెబ్బకు అమెరికా, యూరోపలోని కొన్ని ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తి నిలిపి వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో మిడ్‌వెస్ట్ దేశీయంగా వీటి ఉత్పత్తికి సిద్ధమవుతోంది.

దేశీయ టెక్నాలజీ: ఈ మాగ్నెట్ల ఉత్పత్తికి అవసరమైన కీలక ఖనిజాల ప్రాసెసింగ్ ప్రక్రియ చాలా కష్టంతో కూడుకున్నది. ఇందుకు అవసరమైన టెక్నాలజీని కూడా మిడ్‌వెస్ట్.. హైదరాబాద్‌లోని నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎన్ఎంటీడీసీ) నుంచే సమకూర్చుకుంది. ఈ మాగ్నెట్ల సరఫరా కోసం కంపెనీ ఇప్పటికే దేశంలోని వివిధ ఆటోమొబైల్ కంపెనీలు, విండ్ టర్బైన్ కంపెనీలు, ఎంఆర్ఐ కంపెనీలతో చర్చలు జరుపుతోంది.

## మీ రెంటు రూ.8333 దాటుతుందా?



**న్యూఢిల్లీ-నవభూమి:** తమ వేతనంలో హౌస్ రెంట్ అలవెన్స్ ఉండి, తమ ఆదాయపు పన్ను బెనిఫిట్స్‌లో హెచ్ఆర్ఏ క్లెయిమ్ చేయాలనుకుంటున్న ఉద్యోగులకు బిగ్ అలర్ట్. ఆదాయపు పన్ను చట్టంలోని నిబంధనల ప్రకారం మీ ఇంటి రెంటు లిమిట్‌కు మించి ఉన్నట్లయితే మీరు ఓ విషయం కచ్చితంగా తెలుసుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నుల్లో మీరు హెచ్ఆర్ఏ క్లెయిమ్ చేసేందుకు మీ ఇంటి ఓనర్ పాన్ కార్డు నంబర్ తప్పనిసరిగా కంపెనీ యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుంది. అయితే మరి ఇంటి రెండు లిమిట్ ఎంత? సహా పూర్తి వివరాలు తెలుసుకుందాం.ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ఉద్యోగులు హౌస్ రెంట్ అలవెన్స్ క్లెయిమ్స్ చేయాలనుకున్నప్పుడు వారు ఉంటున్న ఇంటి అద్దె ఎంత ఉందనేది కీలకం. ఇంటి రెంటు ఏడాదికి రూ. 1 లక్షకు పైగా చెల్లిస్తున్నట్లయితే హెచ్ఆర్ఏ పన్ను మినహాయింపు కోసం కచ్చితంగా సదరు ఇంటి యజమాని పాన్ కార్డును కంపెనీకి ఇవ్వాల్సి ఉంటుంది. ఒక వేల ఇంటి యజమాని పాన్ కార్డు ఇవ్వకపోతే పన్ను మినహాయింపు కోల్పోవాల్సి వస్తుంది. అలాగే ఇంటి యజమానిదిగా చెబుతూ తప్పుడు పాన్ కార్డు నంబర్ ఇస్తే చిక్కుల్లో పడతారు. ట్యాక్స్ నోటీసులు వస్తాయి. దీంతో పాటు హెచ్ఆర్ఏ ట్యాక్స్ మినహాయింపులు కోల్పోవాల్సి వస్తుంది.అంతకు ముందు ఐటీఆర్ ఫామ్స్ లేదా యుటిలిటీల్లో హెచ్ఆర్ఏకు సంబంధించిన వివరాలు ఇచ్చేందుకు అవకాశం లేకుండే. కానీ, ఇప్పుడు రూల్స్ మారాయి. ఎక్సెల్ యుటిలిటీల్లో ఆదాయపు పన్ను విభాగం కీలక మార్పులు చేసింది. హెచ్ఆర్ఏ ట్యాక్స్ మినహాయింపులకు సంబంధించి అన్ని వివరాలు ఇవ్వాలి. పాత పన్ను విధానం ఎంచుకుని హెచ్ఆర్ఏ క్లెయిమ్ చేయాలంటే మీ ఇంటి రెంటు ఏడాదికి రూ. 1 లక్ష దాటితే యజమాని పాన్ కార్డు ఇవ్వాలి. ఉదాహరణకు మీ రెంటు నెలకు రూ. 8,333 అంత కన్నా తక్కువగా ఉంటే పాన్ కార్డు అవసరం లేదు. కానీ, ఈ లిమిట్ దాటితే మాత్రం కచ్చితంగా ఇవ్వాల్సిఉంటుంది.ఒక వేళ మీ ఇంటి రెంటు నెలకు రూ. 8,333 నుంచి రూ. 50 వేల మధ్య ఉంటే ఇంటి ఓనర్ పాన్ కార్డు ఒక్కటి ఇస్తే సరిపోతుంది. కానీ, నెలకు రూ. 50 వేలు దాటినట్లయితే పాన్ కార్డుతో పాటుగా రెంటుపై డిడక్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ విషయాలు తెలుసుకోకుండా హెచ్ఆర్ఏ క్లెయిమ్ చేస్తే ట్యాక్స్ బెనిఫిట్స్ కోల్పోవాల్సి వస్తుంది.

## నెల నెలా రూ. 1000 పొదుపుతో రూ. 57 లక్షలు

**న్యూఢిల్లీ-నవభూమి:** పెట్టుబడులు, ఆర్థిక స్వాతంత్ర్యం .. ఇవి ప్రతి ఒక్కరి జీవితంలో కీలకమైనవి. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్లు, దీర్ఘకాలికంగా సంపదను సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎప్పుడు, ఏ స్టాక్‌లో పెట్టుబడి పెట్టాలో తెలియని సామాన్య పెట్టుబడిదారులకు మ్యూచువల్ ఫండ్లు ఒక సురక్షితమైన, లాభదాయకమైన మార్గాన్ని అందిస్తాయి. మార్కెట్ ఒడుదొడుకు లను తట్టుకొని, నిలకడగా రాబడిని ఇచ్చే కొన్ని ఫండ్లు అద్భుతాలు సృష్టిస్తాయి. ఇప్పుడు అలాంటి ఒక అద్భుతమే ఎస్‌బీఐ కన్సంప్షన్ ఆపర్చునిటీస్ ఫండ్ విషయంలో జరిగింది. ఈ ఫండ్ కేవలం నెలకు రూ. 1,000 సిప్ పెట్టుబడిని ఏకంగా రూ. 57 లక్షలకు పైగా మార్చింది.ఈ ఫండ్ ప్రధానంగా వినియో-దారుల ఉత్పత్తులు, సేవల్ని అందించే కంపెనీల్లో పెట్టుబడి పెట్టాలని చూస్తున్న పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుంది. కనీసం 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నవారు, షార్ట్ అండ్ లాంగ్ టర్మ్‌లో మార్కెట్ అస్థిరతను తట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నవారు ఈ ఫండ్‌ను పరిశీలించొచ్చు.ఎస్‌బీఐ కన్సంప్షన్ ఆపర్చుని టీస్‌గా పేరు పొందిన ఈ ఫండ్, దేశంలోని ప్రముఖ వినియోగ ఆధారిత కంపెనీల పనితీరును ట్రాక్ చేసే నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ టీఆర్ఐ బెంచ్‌మార్క్‌ను అనుసరిస్తుంది. ఈ ఫండ్ లక్ష్యం.. వినియోగదారుల వస్తువులు, సేవల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన వృద్ధిని సాధించడం. మే 31, 2025 నాటికి, ఈ ఫండ్ నికర ఆస్తుల విలువ- రూ. 3,028 కోట్లకు చేరుకుంది.ఫండ్ పనితీరు కాలక్రమేణా మారుతూ ఉన్నప్పటికీ, దీర్ఘకాలం లో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది.1 సంవత్సరం: 4.16 శాతం రాబడి ఇవ్వగా.. మూడేళ్లలో 19.21 శాతం చొప్పునఉంది. ఐదేళ్లలో చూస్తే 26.38 శాతం రాబడి ఉంది. 10 సంవత్సరాలలో చూస్తే సగటు వార్షిక రాబడి 15.88 శాతంగా ఉంది. ఎస్‌బీఐ కన్సంప్షన్ ఆపర్చునిటీస్ ఫండ్ గత 20 సంవత్సరాలుగా 18.25 శాతం రాబడిని అందించింది. ఇక స్కీమ్ ప్రారంభం నుంచి చూస్తే 15.50 శాతం సీఏజీఆర్ ఉంది.పెట్టు బడి- రాబడి..25 సంవత్సరాల క్రితం మీరు ఈ ఫండ్‌లో రూ. 1 లక్ష లంప్ సమ్ పెట్టుబడి పెట్టి ఉంటే, దాని విలువ ఇప్పుడు రూ. 42 లక్షలకు పైగా ఉండేది. ఇదే సమయంలో రూ. 1,000 సిప్ అంటే గత 26 ఏళ్లుగా నెలకు రూ. 1,000 చొప్పున సిప్ పెట్టుబడి పెట్టి ఉంటే, మీ పెట్టుబడి ఇప్పుడు ఏకంగా రూ. 57.52 లక్షలుగా మారి ఉండేది.

ఈ ఫండ్ ఎక్కడ పెట్టుబడి పెడుతుంది?

ఈ ఫండ్ ప్రధాన హోల్డింగ్స్‌లో భారతీ ఎయిర్‌టెల్ (5.11%), మారుతీ సుజుకీ (5.06%), జుబిలెంట్ ఫుడ్‌వర్క్స్ (5.05%), బ్రిటానియా ఇండస్ట్రీస్ (4.38%), గణేష్ ఎకోస్పైర్ (4.33%) వంటివి ఉన్నాయి.

## ఎంఎస్ఎంఈలపై మరింత ఫోకస్

**హైదరాబాద్-నవభూమి:** త్వరలో పబ్లిక్ ఇష్యూకి వస్తోన్న ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్.. ఎంఎసఎంఈలకు తన సేవలను మరింత విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయంగా, దేశీయంగా తమ వ్యాపారాలను విస్తరించాలనుకునే ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకమైన సేవలందించనున్నట్లు సంస్థ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) సీఈఓ అతుల్ మెహతా చెప్పారు. షిప్‌రాకెట్ పోర్టల్‌పై ఇప్పటికే 3 లక్షల మంది విక్రేతలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల నుంచి దాదాపు 18 వేల మంది విక్రేతలు షిప్‌రాకెట్ ద్వారా 2 కోట్లకు పైగా ఉత్పత్తులను విక్రయించారని తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఎసఎంఈలు చేసిన షిప్‌మెంట్స్ 35 లక్షలకు పైగా ఉన్నాయన్నారు.

